

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 9 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 21

## మహబూబాబాద్ లో
# ప్లాస్టిక్ భూతం



యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వాడకం

ఎక్కడపడితే అక్కడ విక్రయాలు

ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోతుంది

అధికారుల నామమాత్రపు చర్యలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

నియంత్రణలో యంత్రాంగం విఫలం

పాలిథీన్ ఓ పెనుభూతం అప్రమత్తంగా

లేకుంటే భవిష్యత్తు అంధకారమే

2 లో



## 100 రోజుల్లో మేడారం
# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మేడారం ఆలయ అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

మేడారం, ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు

మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి

మేడారం అభివృద్ధికి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్...

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు ప్రఖ్యాతలు దక్కించుకున్న మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా తల్లుల ఆలయ అభివృద్ధికి పలు డిజైన్లను అధికారులు ముఖ్యమంత్రికి చూపించారు. అయితే పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. భక్తులకు సౌకర్యంగా మిగతా 2లో..

## ఈ నెల 13న జాతీయ మెగాలోక్ అదాలత్

రాజీయే రాజమార్గం

లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

2 లో



## నల్లబెల్లిలో జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యయత్నాం



2లో..





## నల్లబెల్లిలో జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యయత్నం

నల్లబెల్లి , సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన మండల వ్యాప్తంగా తీవ్ర చర్చ నీయసంగా మారింది. ఇందుకు గల కారణాలు స్పష్టంగా తెలియకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి జూనియర్ అసిస్టెంట్ ను చికిత్స కోసం తరలించారు.

## ఈ నెల 13న జాతీయ మెగాలోక్ అదాలత్

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపారు.రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఘనంగా చల్లా జన్మదిన వేడుకలు



గీసుగొండ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు కేక్ కట్ చేసి,ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని పి.డి.ఆర్ గార్డెన్ లో చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్ మాట్లాడుతూ పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసిన ఘనత చల్లా ధర్మారెడ్డిదేనన్నారు. రాబోయే రోజుల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగురేస్తామని అన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,చల్లా వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ముంత కళావతి రాజయ్య యాదవ్,మాజీ సర్పంచ్ లు బోడకుంట్ల ప్రకాశ్,జయపాల్ రెడ్డి,అంకిత నాగేశ్వర్ రావు,నాయకులు గోలి రాజయ్య,గుర్రం రఘు,పసుల రాజేందర్,మంద రాజేందర్,మున్నా,లెనిన్,గోనె నాగరాజు,కోట ప్రమోద్,కొండా రాధ,కోట రేణుక తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



మొదటి పేజీ తరువాయి..

ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్న సీఎం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాల వారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, పలువురు ఉన్నతాధికా రులు పాల్గొన్నారు. కాగా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు క్షేత్రస్థాయి పర్యటనకు వస్తానని సూచించడంతో ఇక మేడారం అభివృద్ధి, శాశ్వత నిర్మాణ పనులు, స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి మార్గం సులభం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మహబూబాబాద్ లో ప్లాస్టిక్ భూతం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్(సూర్య): పాలిథీన్ బ్యాగులు ఓ పెనుభూతం లాంటివి.. ఇది ప్రజల్ని ప్రజల జీవితాలను దహించి వేస్తుంది. ప్రళయం కన్నా పెద్ద ప్రమాదమే. దీని వల్ల పర్యావరణానికెంతో హాని కల్గిస్తుంది. మురికి కాల్వలు పాలిథీన్ కవర్లతో నిండిపోతూ నిలువున ముంచెస్తున్నాయి. ఈ మురికినీరు చెరువుల్లో చేరడంతో ఆ నీటిని తాగిన పశువులు మృత్యు బారిన పడడమే గాకుండా మనుషులు సైతం అనారోగ్యాల బారిన పడ్తూ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. కాగితాలు మట్టిలో కలిసిపోయినా ప్లాస్టిక్ కవర్లు మాత్రం










దశాబ్దాలైన మట్టిలో కృషించిపోవు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ చూసిన ప్లాస్టిక్ కవర్ల భూతమే కనిపిస్తుంది. గతంలో సుప్రీం కోర్టు సైతం పాలిథిన్ కవర్లను నిషేధించాలంటు తీర్పునిచ్చింది. అయినా మార్కెట్లో మాత్రం పరిశ్రమలు తమ ఇష్టానుసారంగా నాణ్యత లేకుండా కవర్లను తయారు చేస్తుండటం, వాటిని వ్యాపారస్తులు వాడటం మామూలై పోయింది. ప్రస్తుత పరిస్థితులలో కొన్ని స్వచ్ఛంధ సంస్థలు ప్లాస్టిక్ వాడవద్దంటూ పలుమార్లు విద్యార్థులతో ప్రచారాలు, ర్యాలీలు నిర్వహించినా ఫలితం లేకుండాపోతుంది.ఇటు వ్యాపారస్తులు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు.మార్కెట్లో ఇటీవల నాణ్యతలేని కవర్లను విచ్చలవిడిగా వ్యాపారస్తులు వినియోగిస్తున్నారు. ఈ కవర్ల వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడటమే కాకుండా పర్యావణం కూడా పూర్తిగా దెబ్బతింటుంది. ఈ అత్యంత హానీకరమైన పాలిథిన్ను ప్రత్యేకంగా అదికారులను నియమించి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకుంటే అమాయక ప్రజలు క్యాన్సర్, టీబి తదితర వ్యాధుల బారిన పడి విలువైన ప్రాణాలను పాల్థిన్ దహించివేస్తుంది. ఈ ప్లాస్టిక్ భూతం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు గ్రామాలలోని వీటి వినియోగం రోజురోజుకు ఎక్కువగా ఉంది.ప్రభుత్వ అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు ను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు 150

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలను అందజేశారు. ప్రజలు వినతి





పత్రం అందజేస్తూ తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరిస్తూ ప్రజలు తమ సమస్యలను చెప్పగా కలెక్టర్ ఓపిగ్గా వింటూ సమాధానం ఇచ్చారు. వినతి పత్రం స్వీకరించిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 150 వినతులను ప్రజలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వస్థ నారి, సశక్త పరివార్ అభియాన్ నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్: మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టిన స్వస్థ నారి – సశక్త పరివార్ అభియాన్₹ కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో స్వస్థ నారి – సశక్త పరివార్ అభియాన్ పథకంపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అభియాన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి, మహిళలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలను అందించనున్నారని తెలిపారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, బలోపేతం చేయడం కుటుంబాల ప్రగతికి అత్యంత ముఖ్యమని అన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్వస్థ నారి – సశక్త పరివార్ అభియాన్ పేరుతో ఆరోగ్య కార్యక్రమాలను సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యా ప్తంగా నిర్వహించనున్నారని,. గాంధీ జయంతిన ఈ కార్యక్రమం ముగియనుం దని వివరించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ మాసంతో సమన్వయం చేస్తూ ఈ అభియాన్ను దేశవ్యాప్తంగా ప్రారంభించను న్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని మధ్యప్రదేశ్ లోని ఇండోర్ నగరంలో ప్రధాన మంత్రి ప్రారంభిస్తారన్నారు.మహిళలకు రక్తపోటు, మధుమేహం నోటి, రొమ్ము, గర్భాశయ ముఖం క్యాన్సర్ స్క్రీనింగ్ ఉంటుందని అలాగే రక్తహీనత పరీక్షలు, యువతులకు, మహిళలకు సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ట్యూబర్కులోసిస్,సికిల్ సెల్ వ్యాధి పరీక్షలతో పాటు నిపుణులైన వైద్యుల సేవలు.మొదలైనవి అందంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిఆర్డీఓ బాల కృష్ణ ఆర్డిఓ రవి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారానికి

# సత్వర చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసు కుని 68 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. పరిష్కారంలో జాప్యం జరగొద్దని హెచ్చరించారు.సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులనకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తుకు స్పష్టమైన సమాధానం, తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగానికి తెలియజేయగల వేదికని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఫోటో ట్రేడ్ ఎక్స్ పో 2025 పోస్టర్ ఆవిష్కరణ



కాటారం, సెప్టెంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ , ఫోటో టెక్ ఎడిట్ పాయింట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 19, 20, 21 వ తేదీలలో జరగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బండ రగొత్తం రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాలులో జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుల శివ, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ తొంబర్ల రాజేంద్రప్రసాద్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ పారుపల్లి శ్యామ్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల కోసం వర్క్షాప్లు, సాంకేతిక సెషన్లు, ప్రత్యేక డెమోలు కూడా ఈ ఎక్సపోలో ముఖ్య ఆకర్షణలుగా ఉండును ఉన్నట్లు తెలిపారు. ఫోటో రంగం అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఫోటోగ్రాఫర్ ఈ ఎక్సపోలో తప్పనిసరిగా పాల్గొని లాభం పొందాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుమ్మడి సందీప్, ఉపాధ్యక్షులు తోట మాధవ్, ప్రధాన కార్యదర్శి బి రాజబాబు, ఎన్ నరేందర్, నల్ల వేణి దేవేందర్, కనుకుల దేవేందర్, మేకల రమేష్, తూర్పాటి సత్యం, ఇర్నాల సుమన్, వాసు, అమ్జద్, రవి, మనోజ్, శ్రీకాంత్, ప్రకాష్, రాజు, ధనుంజయ్, లక్ష్మణ్, శ్రావణ్, రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈనెల 17 నుండి స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా అమలుపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య: మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకూ స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలతో మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు శిబిరాలు నిర్వహించేందుకు 'స్వాస్థ్ నారీ', సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్రంలోని మహిళలకు పక్షం రోజుల పాటు నిర్దేశించిన ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యులచే అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. అధిక



రక్తపోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు , బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యుక్త వయస్సు అమ్మాయిలకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలో విద్యార్థినులకు అనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. 15 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై మహిళలకు తెలియజేయాలని, ఇందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా , స్పెషలిస్ట్ వైద్యులను సమీకరించుకొని ప్రైవేటు డాక్టర్ల అసోసియేషన్ ల సహకారంతో ఈ వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు వివిధ ప్రభుత్వ విభాగాలు తమ యొక్క సహకారం అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఇన్చార్జి సీఈవో రవి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి నిర్మల, గిరిజన, బీసీ సంక్షేమ శాఖ అధికారులు ప్రేమకళ, లక్ష్మణ్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, గైనకాలజిస్టుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీ లక్ష్మి, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సౌలభ్యం కోసం అదనపు యూరియా కేంద్రాలు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్: ప్రస్తుత వానాకాలం పంటల సాగు దశలో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో, పారదర్శకంగా అందించుటకు జిల్లా వ్యాప్తంగా రైతు వేదికలతో పాటు పిఎసిఎస్ లలో అదనపు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. విక్రయ కేంద్రాలకు అవసరమైన ఈ-పాస్ యంత్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తన ఛాంబర్ లో పిఏసిఎస్ డీలర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దీంతో రైతులు ఎలాంటి నిరీక్షణ లేకుండా తమ గ్రామం లోనే యూరియాను కొనుగోలు చేసుకోవచ్చన్నారు.యూరియా పంపిణీలో బాధ్యత వహించే సిబ్బందికి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కూడా అందించామన్నారు రైతులు తమ తమ గ్రామాలకు కేటాయించిన రైతు వేదికలలో లేదా అదనపు విక్రయ కేంద్రాలలోనే యూరియా కొనుగోలు చేసుకోవాలన్నారు. యూరియా పంపిణీ వ్యవసాయ విస్తరణ అధికారుల పర్యవేక్షణలో పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు, పంట నమోదు పత్రాలు తీసుకువచ్చి యూరియా పొందాలన్నారు .అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ వంటి ఘటనలు చోటుచేసుకుంటే, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరానికి మించిన యూరియాను వాడవద్దని శాస్త్రీయ పద్ధతిలో యూరియాను వినియోగించాలన్నారు.



**జిల్లాలో ఏర్పాటైన అదనపు యూరియా విక్రయ కేంద్రాలు**

బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట -పిఏసిఎస్ కట్కూర్, పిఏసిఎస్ బచ్చన్నపేట , పిఏసిఎస్ బచ్చన్నపేట - కొడ్వటూర్, పిఏసిఎస్, బచ్చన్నపేట - నాగిరెడ్డి పల్లి బచ్చన్నపేట - ఇంగంపల్లి, పాలకుర్తి మండలం, పాలకుర్తి - రైతు వేదిక చెన్నూర్, పాలకుర్తి - రైతు వేదిక విస్నూర్, పాలకుర్తి - రైతు వేదిక ముత్తారం పిఏసిఎస్, పాలకుర్తి - రైతు వేదిక గూడూరు, పిఏసిఎస్, తొర్రూర్ - ఎరవేణు, చిల్పూర్ మండలం, స్టేషన్ ఘన్పూర్ - రైతు వేదిక ఇంగంపల్లి జనగాం మండలం పిఏసిఎస్ జనగాం - పెంబర్తి పిఏసిఎస్ జనగాం - రైతు వేదిక ఒబులేశ్వాపూర్.



# వినతులను సత్వరమే పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**136 ఫిర్యాదుల స్వీకరణ**



వరంగల్, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 60, జిడబ్ల్యూ ఎంసీ 21, విద్యాశాఖ 11, సహకార శాఖ 9, గృహ నిర్మాణ శాఖ 7, వైద్య ఆరోగ్య శాఖ, ఉపాధి కల్పన శాఖలకు 3 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించిన 22 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, మానవతా దృక్పథంతో పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, హౌసింగ్ పీడీ గణపతి, డిసిఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఆర్సివో అపర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, విభాగాల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 7 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమే

## పోలింగ్ కేంద్రాల ముసాయిదాలో అభ్యంతరాలుంటే చెప్పాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదెనని ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే చెప్పాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 జడ్పిటిసి, 109 ఎంపిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలు సజావుగా జరిగేలా






580 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్లు పురుషులు - 1,47,388 మంది మహిళలు - 1,54,744 మంది ఇతరులు 15 మొత్తం 3,02,147 మంది ఓటర్లున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. ముసాయిదా ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లాలోని అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. వాటిని పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 6వ తేదీ నుండి 8 వ తేదీలలోపు లిఖితపూర్వకంగా ఎంపిడివోలకు అందచేయాలని సూచించారు. అందిన అభ్యంతరాలను 9వ తేదీన పరిష్కరించి, తుది ఓటరు మరియు పోలింగ్ కేంద్రాల జాభితాను ఈ 10వ తేదీన ప్రకటిస్తామని స్పష్టం చేశారు. 600 మంది ఓటర్లను ప్రామాణికంగా తీసుకుని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ, ఇంఛార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న తుది ఓటరు జాబితా

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 08 ,మేజర్ న్యూస్ సూర్య: జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.





సోమవారంసమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,జడ్పీ సీఈఓ మాధురి షా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే అన్ని మండలాల్లో గ్రామ పంచాయతీల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ను ప్రచురించడం జరిగిందని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు.వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10 న తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తెలిపారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ సరిత, కాంగ్రెస్ పార్టీ నుండి భృంగి భాస్కర్, బీజేపీ నుండి ఏగుర్ల విజయ భాస్కర్, బిఆర్ఎస్ నుండి రావేల రవి, బి ఎస్ పి నుండి మడిపడిగ చంద్రశేఖర్, టీడీపీ నుండి తేజవత్ అజయ్ కుమార్, సిపిఐ నుండి సోమయ్య,, సిపిఎం నుండి జోగు ప్రకాష్ పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తు లను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన దరఖాస్తులన్నిటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రీవెన్స్ డే లో జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్: రైతులకు ఎరువుల విక్రయాల్లో రద్దీ తగ్గించి సౌకర్యవంతంగా పంపిణీ చేయడానికి అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారుసోమవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనంగా ఏర్పాటు చేయనున్న 16 ఎరువుల విక్రయ కేంద్రాలకు ఈ-పాస్ యంత్రాలను పంపిణీ చేశారు. రైతులు సమయానికి ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులు రద్దీ తగ్గించేందుకు అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. రైతు అవసరాలు తీర్చడం మన అందరి బాధ్యతని, ఎరువుల సరఫరా సమయానికి జరిగేలా వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తదితరులు పాల్గొన్నారు.



## సీతారాంపురం గ్రామాన్ని సందర్శించిన
# సిపియం మండల కమిటీ

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్ : మరుగు జిల్లా వెంకటాపురం మండలం సిపియం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యం లో సీతారాంపురం గ్రామాన్ని సందర్శించడం జరిగినదిఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం .వాసు మాట్లాడుతూ ఈ గ్రామానికి త్రాగునీరు లేక బురద నీళ్ళు త్రాగడం వలన విషజ్వరాలు వస్తున్నాయని అన్నారు,అంతేకాకుండా గతంలో మలేరియా,టైఫాడ్, జ్వరాలు రావడం వలన మెడికల్ క్యాంపు నిర్వహించేవారు అని అన్నారు ఈ సమస్యను పరిష్కరించకపోతే గ్రామ ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు .ఈపర్యటనలో సిపిఎం మండల నాయకులు కుమ్మరి .శ్రీను,ఇర్ప .శ్రీను,కృష్ణ, రంగయ్య, మల్లయ్య, నాగేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను
# విజయవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్: ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను గ్రామస్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ మిషన్ పై మిషన్ భగీరథ, విద్య, వైద్య, డిఆర్డిఓ, గిరిజన సంక్షేమ, మహిళా సంక్షేమ, అటవీ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో కాటారం, పలిమెల, మహా ముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోని 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్టాత్మకమైన సుపరిపాలనకు 17 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో డిస్టిక్ ప్రాసెస్ ల్యాబ్ గా






ఎంపిక చేసిన సిబ్బందికి కార్యక్రమ అమలుపై 15 అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అవగాహన పొందిన సిబ్బంది గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టబడిన ఈ పథకాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన, సేవల్లో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో చేపట్టారని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా పనిచేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అన్ని శాఖల సిబ్బంది ఆదికర్మ యోగి మిషన్ పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య వస్తే ఇది నా శాఖకు సంబంధించినది కాదన్న ధోరణిలో వ్యవహరించొద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డిఓ బాలక్రిష్ణ, డీఈఓ రాజేందర్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీని వినియోగించుకొని
# ఆరోగ్యవంతులుగా ఉండాలి

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కావలసిన వైద్య సౌకర్యాలను దరి చేర్చాలని గొప్ప ఉద్దేశంతో వైద్య సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. మల్లికార్జున్ రావుతో కలెక్టర్ కలిసి కార్యక్రమంలో పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేక రకాల వ్యాధుల నుండి త్వరగా కోలుకోవడంలో ఫిజియోథెరపీ ఎంతో పనిచేస్తుందన్నారు. ప్రజలు తప్పనిసరిగా ఫిజియోథెరపిస్టుల సేవలను వినియోగించు కోవాలని సూచించారు. ప్రజలు చురుకుగా, ఆరోగ్యంగా, స్వతంత్రంగా జీవించేందుకు ఫిజియోథెరపిస్టులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. ఎ. మధుకర్ యాదవ్, ఫిజియోథెరపీ



వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.








# పడకేస్తున్న పల్లెలు
## పట్టించుకోని వైద్యాధికారులు
## ప్రజా పాలనలో ప్రజల రక్షణ గాలిలో దీపం అంటూ ఆరోపణలు
## పల్లె జ్వరాలకు మందులేవి మందలించే నాదుడేడి?

తొర్రూర్ డివిజన్ సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : డివిజన్ పరిధిలో పల్లెలు విష జ్వరాలతో పడకేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో విష జ్వరాలు ప్రబలుతున్న అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా ప్రజారక్షణ గాలికి వదిలేయడం విశేషం. దీనికి కారణం ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ కరువవడమే ఈ నిర్లక్ష్యానికి మూలమని ప్రజలు బావాటంగా చర్చించుకుంటున్నారు. మంచం పట్టిన మందులు ఇచ్చే డాక్టర్ లేడు మళ్ళీ చూసే నాయకుడు లేడు, దీని మూలంగా పల్లె ప్రజల యొక్క ఆరోగ్యం దినదిన గండం నూరేండ్ల ఆయుష్ గా మారింది. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో మందులు సరఫరా చేస్తూ హెల్త్ క్యాంప్స్ నిర్వహించవలసిన వైద్యాధికారులు కడుపులో చల్ల కదలకుండా పనిచేయడం సోచనీయం. ఎలాంటి జ్వరాలు ప్రజలకు వచ్చిన ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రధాన దిక్కుగా కనిపించడం చర్చనీయాంశంగా మారింది. సీజనల్ వ్యాధులను ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పేదల రక్తాన్ని జలగల్లాగా పీల్చి తిప్పి చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని వినికిడి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి అధికారుల యొక్క నిర్లక్ష్యంపై నిఘా వేసి తొర్రూర్ డివిజన్ పరిధిలో ఉన్న పల్లె ప్రజల యొక్క ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులతో సమావేశం



### ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు పిఈఓ రామిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల రిజర్వేషన్ల జోలికొస్తే తాట తీస్తాం




స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండలాలకు చెందిన లంబాడీలు సోమవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నుంచి బస్టాండ్ వద్ద గల అంబెడ్కర్ విగ్రహం వరకు ఆత్మ గౌరవ శాంతి ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకుడు మాలోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ తమ జాతిపై జరుగుతున్న కుట్ర కుతంత్రాలను తిప్పి కొట్టాలని తమ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో వేసిన కేసును కొట్టివేయాలని డిమాండ్ చేశారు.డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగంలో ఎస్టీ జాతికి కల్పించిన రిజర్వేషన్లు అలాగే కొనసాగాలని అన్నారు. గతంలో 7.6 శాతం ఉన్నటువంటి తాము ప్రస్తుతం 9.6 శాతానికి చేరుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆదివాసీలు,లంబాడీలు ఒక్కటేనని తమను విడదీసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఆనాటి బ్రిటిష్ వారి హయాంలో 1935 నుంచే తమకు రిజర్వేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. సోయం బాబు రావు,తెల్లం వెంకటేశ్వర్లు తమ రిజర్వేషన్లు తొలగించాలని 2018 లో హై కోర్టులో పిటీషన్ వేస్తే ఆ పిటిషన్ ను హై కోర్టు కొట్టి వేసిందని వివరించారు.ఎవరైనా లంబాడీల రిజర్వేషన్ల జోలికొస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు గుగులోతు మధు నాయక్,భూక్య స్వామి నాయక్, భూక్య సుందర్ నాయక్ , గుగులోతు నాగేందర్ నాయక్, భూక్యహారన్, మాలోతు శ్రీను, గోపాల్ నాయక్, రాకేష్ , భూక్య సురేష్, గుగులోతు పంతు, భూక్య భద్రమ్మ, గుగులోతు సమ్మన్న, బట్టు రెడ్డి నాయక్, గుగులోతు మోహన్ నాయక్, భూక్య యాదగిరి,భూక్య శ్రీను,భూక్య రాజు , భూక్య మోహన్ నాయక్, మల్లు రవి నాయక్, గుగులోతు బాలాజీ నాయక్, యూత్ నాయకులు భూక్య విజయ్ నాయక్ ,వెంకటేష్, భూక్య సంతోష్, నునావత్ రవి, రాజశేఖర్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పై రాజకీయ నాయకులతో సమావేశం

### ఇంచార్జీ ఎంపీడీఓ రాంమూర్తి



మల్హర్, సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి అధ్యక్షతన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను పురస్కరించుకుని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై ఓటరు జాబితాపై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, కె. చంద్రయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోట రవి, అన్నంనేని మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పర్వతగిరి (సెప్టెంబర్ 8 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పార్టీ కార్యకర్త దుండి హరిష్ నాన్న దుండి సారంగపాణి మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, కొండ వెంకటేశ్వర్లు, చిదురు తిరుపతి, అంబటి కుమార్, నీరటి వెంకన్న, నీరటి జానీ, నీరటి ప్రశాంత్, చిన్నపెల్లి దేవేందర్ చిన్నపెల్లి అజయ్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం

### కార్పొరేటర్ - సుంకరి మనీషా శివకుమార్

### 16వ డివిజన్ లో ఘనంగా చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు




గీసుగొండ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారలో మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డి పరకాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గా నిరంతరం కృషి చేశారని,వారి పట్టుదలతో మండలానికి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు వచ్చిందని,డివిజన్ వ్యాప్తంగా ధర్మారెడ్డి కృషితోనే అభివృద్ధి జరిగిందని, పరకాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న చల్లా ధర్మారెడ్డి రాబోయే రోజుల్లో మళ్ళీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పరకాల ప్రజలకు సేవ చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య,డివిజన్,గ్రామ అధ్యక్ష కార్యదర్శులు,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువత తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంటు పోయినది**

వరంగల్ జిల్లా ఊర్సు కరీంబాద్ ప్రాంతానికి చెందిన భలభద్ర జయలక్ష్మి W/O చక్రపాణి కి చెందిన ఇంటి కాగితాలు తీసుకెళ్తుండగా ( ఇంటి నెంబర్ 18-8-39/1) బైక్ మీద వెళుతుంటే పడిపోయాయి. దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కి సంప్రదించగలరు.

తగిన పారితోషకం ఇవ్వబడును.

**8185001354,9398221891**

## రైతులకు ఇబ్బంది కలగకుండా

# యూరియా పంపిణీ చేయాలి



యూరియా పంపిణీ పరిశీలించిన జిల్లా కలెక్టర్

క్యూలైన్లో తోపులాట జరగకుండా

పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండాలి

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ఇనుగుర్తి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం ఇనుగుర్తి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా పంపిణీని స్వయంగా పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని అన్నారు. క్యూ లైన్లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం ఇనుగుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి



ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. వారికి సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, తాహసిల్దార్ తరంగిణి, ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్, మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,వైద్యాధికారి సురేష్, సీఐ నరేందర్, ఎస్సై కరుణాకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## ముసాయిదా ఓటర్ల జాబితా పై

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో ముసాయిదా ఓటర్లు, పోలింగ్ కేంద్రాల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని 12మండలాల్లో గ్రామపంచాయతీల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ఇప్పటికే ప్రచురించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేయాలన్నారు. సోమవారం 12మండలాల్లో ఎంపీడీవోలు మండల స్థాయి లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశానికి హాజరైన





రాజకీయ పార్టీల ప్రతినిధులు మండలాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటి సమాచారాన్ని అందజేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి 9వ తేదీన సవరించిన అనంతరం పదో తేదీన ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయని, 12 మండల ప్రజా పరిషత్, 12 జిల్లా ప్రజా పరిషత్ లు ఉన్నాయి అని పేర్కొన్నారు. జిల్లాలో 370871 మంది ఓటర్లు ఉండగా , ఇందులో మహిళా ఓటర్లు 190201 ఉండగా, పురుష ఓటర్లు 180666, ఇతరులు నలుగురు ఓటర్లు ఉన్నారని తెలిపారు. హనుమకొండ జిల్లాలో 631 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వెల్లడించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ ఇన్చార్జి సీఈవో రవి సమాధానమిచ్చారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి.శ్రీనివాసరావు, శ్యాంసుందర్, ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ ఫైజుల్లా, నిశాంత్, రజనీకాంత్, ఎండి. నేహాల్, డాక్టర్ ఇండ్ల నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, జయంత్ లాల్, తదితరులతో పాటు అధికారులు పాల్గొన్నారు.



## 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్): జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ సిఈఓ రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలి: సిపిఎం దర్నా



మంగపేట, సెప్టెంబర్ 8 సూర్య (మేజర్ న్యూస్):మండలంలోని ఏటూరునాగారం నుండి రాజుపేట వరకు రోడ్డు గుంతలు పడి వాహనాలకు ఇబ్బందిగా ఉందని త్వరితగతిన రోడ్డు మరమ్మత్తు చేయాలని సోమవారం కోమటిపల్లి క్రాస్ వద్ద ప్రధాన రహదారిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు.

కార్యక్రమంలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి ఎండి దావూద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏటూ రునాగారం నుండి రాజుపేట వరకు 165 రహదారి గుంతలు పడి వాహనదా రులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురతున్నారని తెలిపారు. ఇసుక లారీలకు అనుమతి ఇచ్చి రహదారులు పాడవడానికి ప్రధాన కారణమయ్యా రని, ఇసుక దోపిడీ ద్వారా ప్రభుత్వానికి కోట్ల కొద్ది ఆదాయం వస్తునప్పటికి, రోడ్లు బాగుచేసే దానిపై చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంగపేట సీనియర్ నాయకులు ఎన్ఎస్ ప్రసాద్, ఎల్ పి ముత్యాలు, సిఐటియు మండల నాయకులు మడే రవి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పూనెమ్ నాగేష్, కుర్సం చిరంజీవి, తోలేం కృష్ణ, సిపిఎం పార్టీ మండల నాయకులు మంగయ్య, ఉప్పలపాటి రామారావు, దేవయ్య, జన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులకు కూడా జీతాలు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

### ములుగు మున్సిపాలిటీలో వేతనాలు అందక అధికారుల వేధింపులు తట్టుకోలేక మహేష్ ఆత్మహత్య

### బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ అండ

### ప్రభుత్వం మైదం మహేష్ కుటుంబానికి న్యాయం చేసే దాకా పోరాటం చేస్తాం

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన

### బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 7 (మేజర్ న్యూస్): ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుడు మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనేనని దీనికి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బడే నాగజ్యోతి కార్యకర్తలతో కలిసి ఏరియా హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఐదు నెలల నుండి వేతనం అందించడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు మైదం మహేష్ అధికారులను కోరిన కూడా జీతం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మైదం మహేష్ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క బాధ్యత వహించి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణం పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోను సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కారీ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యం కప్పు పుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టమని, కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి కుటుంబానికి అందిస్తామని బడే నాగజ్యోతి తెలియజేశారు. మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా ప్రభుత్వంపై పోరాట చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయ్ రామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, కోగిల మహేష్, వేల్పుల సత్యం, ఆకుతోట చంద్రమౌళి, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, గడ్డమీది భాస్కర్, యూనిస్, మాదం సాగర్, వాంకుడోత్ రాందాస్, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, సోహెల్, కోడపాక మహేందర్, జట్టి పున్నం, దేవర రాజు, ఇరుప విజయ, మర్రి అంకుష్, ఎండి ఖాసీం, ఆరెపల్లి కిషన్, తదితరులు పాల్గొన్నారు.







# అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి

### డీఈఓ - రంగయ్య నాయుడు

### శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

వరంగల్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): అక్షరాస్యతతోటే అభివృద్ధి సాధ్యమని,విద్యార్థులు నిరక్ష్యరాస్యులను దత్తత తీసుకుని వారిని అక్షరాస్యులుగా మార్చాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు అన్నారు.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేటలో వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో విద్యకు మించినది ఏదీ లేదని,పేదవారిని ఉన్నత స్థితికి చేర్చే శక్తి విద్యకు మాత్రమే ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్,అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి రమేష్ రెడ్డి,సీఎంఓ నాగేశ్వరరావు,ఖిలా వరంగల్ మండల విద్యాధికారి ప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదబాయి, ప్రాథమిక పాఠశాల ప్రకాష్ గౌడ్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రఫిక్ హాజీ ,రమేష్,జాటోతు లకుపతి, షమీం,సుల్తానా, ఊహ, ఫర్జానా,శ్రీనివాస్, వివేక్,తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడు ఉద్యోగస్తుల సంఘం ఎన్నిక జిల్లా అధ్యక్షులుగా ఒల్లాల మల్లేష్

కాటారం, సెప్టెంబర్ 08 , మేజర్ సూర్య న్యూస్: నాయకపోడు ఉద్యోగస్తుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కూన దయానంద స్వామి పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్హార్ రావు మండలం రుద్రారం లక్ష్మీదేవి గుడి ఆవరణలో సోమవారం జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా ఒల్లాల మల్లేష్ ,ఉపాధ్యక్షులుగా తీరి జేసి సత్యం, తాయి నేని అంజయ్య, కుర్రీ శ్రీనివాస్, బెల్లంకొండ భీమక్క ,డిప్యూటీ జనరల్ సెక్రటరీగా లక్కీ తిరుపతి ,కోశాధికారిగా గుంటి శ్రీశైలం, జాయింట్ సెక్రటరీగా మానేటి లక్ష్మీరాజు, పోలం శ్రీశైలం, కోట సులోచన, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుంటి శంకర్ ,బీసుల శ్రీనివాస్, భీముని రమేష్, పల్లవి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుంటి రాములు, పొలం రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సారంగపాణి గుంటి మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

## దామెర ఎంపిడిఒకి వినతిపత్రం సమర్పణ



దామెర:సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని దుర్గంపేట గ్రామం మరియు శాయంపేట మండలం గంగిరేనీగూడెం గ్రామంలో ఓటర్లు రెండు చోట్ల పేర్లు ఉన్నందున, ఆ డూప్లికేట్ ఓట్లు తొలగించాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కల్పన కు వినతిపత్రం అందజేయడం జరిగిందని దామర మండల బిజెపి అధ్యక్షుడు రాజ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో పారదర్శ కత కోసం డూప్లికేట్ ఓటర్లను తక్షణమే తొలగించాలని, ప్రజాస్వామ్యా న్ని కాపాడే విధంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొడాల మధుకర్, ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

## రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలకు సన్మానం

చిట్యాల, సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్: సమాజంలో తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదే అని తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపిడివో జయశ్రీ లు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రప టానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా తహశీల్దార్, ఎంపీడీవో లు మాట్లాడుతూ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులుగా ఉపాధ్యాయులు నిలుస్తున్నారని అన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, సత్కరించడం మంచి సాంప్రదాయమన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా మెమెం టోలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోల్కొండ భిక్షపతి, ఝాన్సీ రాణి, గిరగాని కృష్ణ, వాసంతి, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత లింగయ్య, పీఆర్టీయూ జిల్లా ప్రధాన




కార్యదర్శి కిరణ్ కుమార్, జిల్లా అవార్డు గ్రహీత సుధాకర్, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# కాట్రపల్లిలో యూరియా కోసం రైతుల కష్టాలు

రాయపర్తి సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : పొద్దున్నే లేచి పని పాట వదిలిపెట్టుకొని సాగు చేసుకుంటున్న పంటలను కాపాడుకోవడానికి యూరియా బస్తాల కోసం రైతులు గంటల తరబడి నిలబడి నిలబడి కాళ్లు గుంజి చివరకు తమ చెప్పులను లైన్ లో పెట్టి కాపు కాసి నిరీక్షణ చేసిన ఒక్క బస్తా యూరియా బస్తా కూడా దొరకని సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సోమవారం చోటుచేసుకుంది మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని స్వాతి ఫర్టిలైజర్ షాపులోకి ఆదివారం యూరియా బస్తాలు వచ్చాయని రైతులు సమాచారం తెలుసుకున్నారు దీనితో సోమవారం ఉదయమే రైతులు పొద్దున్నే ఆ షాపు ముందు యూరియా బస్తాల కోసం ఆధార్ కార్డులు పాస్ బుక్ లతో లైన్లో నిలబడ్డారు అయితే వ్యవసాయ శాఖ అధికారులు రాకపోవడంతో నిరీక్షణ చేసిన రైతులు తమ చెప్పులను లైన్లో పెట్టి చెట్ల కింద కూర్చున్నారు చివరకు వ్యవసాయ అధికారులు వచ్చి రైతులకు టోకెన్లు ఇచ్చిన వచ్చిన యూరియా బస్తాలు సరిపోక మిగిలిన రైతులు తీవ్ర నిరాశ చెందారు ఈ యూరియా బస్తాలు దొరికేది ఎప్పుడు పంటలను కాపాడుకునేది ఎప్పుడు ఈ రైతుల కష్టాలు తీరేది ఎప్పుడు అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రైతులకు తగినంత యూరియా అందించి మా పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు








## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలకు ఎంపికైన కాటారం కేజీబీవీ విద్యార్థులు

కాటారం, సెప్టెంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: భావితరాలకు సాంప్రదాయ కళలపై అవగాహన కల్పించేందుకు, వివిధ రకాల కలలో రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో కళా ఉత్సవాల నిర్వహిస్తున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో కళా ఉత్సవ్ 2025 జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో కే పరిమళ (ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం), 9వ తరగతి విద్యార్థులు బి అలేఖ్య, ఎం హరి ప్రియ ఎంపికైనట్లు కస్తూర్బా గాంధీ విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ చల్ల సునీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో పాటు

# పౌష్టిక ఆహారాన్ని అందించాలి



**అధికారులు హాస్టల్స్, స్కూల్స్ తరచూ తనిఖీలు చేయాలి**

**వార్డెన్ నుండి డిఈఓ విధులు సక్రమంగా నిర్వహించాలి**

**అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 7 (మేజర్ న్యూస్): ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల, హాస్టల్స్ లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో డిఈఓ, ఏపిఓ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం పై అధికారులు హాస్టల్స్, స్కూల్స్ తరచూ తనిఖీలు చేయాలని సూచించారు. వార్డెన్ నుండి డిఈఓ వరకు అందరు విధులు సక్రమంగా నిర్వహించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా, హాస్టల్స్ పరిసరాలు శుభ్రత, విద్యార్థుల విద్యానందిస్తున్న తీరును పరిశీలించాలని అన్నారు. తనిఖీలో సిబ్బంది పని తీరు బాగుగా లేకుంటే చర్యలు తీసుకోవాలని లేనిచో మీపై చర్యలు తీసుకోబడతాయనీ కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఏపిఓ వసంత రావు, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ నాయక్, బిసి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెపి ప్రిన్సిపల్ ను సన్మానించిన విద్యార్థులు



కమలాపూర్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాదులోని శిల్పకళా వేదికలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయాల సెక్రటరీ సైదులు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు ను అందుకున్న కమలాపూర్ ఎం జె పి బాయ్స్ స్కూల్ ప్రిన్సిపల్ డా, తాడూరి రవీందర్ ను 5 వ తరగతి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇలాంటి ప్రిన్సిపల్ కమలాపూర్ ఎం జె పి బాయ్స్ స్కూల్ కి ఉండడం విద్యార్థులు చేసుకున్న అదృష్టం అని కొనియాడారు. ప్రిన్సిపల్ గా విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధ్యాయులతో సమావేశం అయి ఎప్పటికప్పుడు విద్యార్థుల చదువుపై రిపోర్ట్ తీసుకుంటూ ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 5 వ తరగతి విద్యార్థులు పల్లెబోయిన దిలీప్,హిమాన్ష్, పేరెంట్స్ పల్లెబోయిన కుమార్, బండారి నరేష్, 5 వ తరగతి ఉపాధ్యాయులు ముల్కల రాజేందర్ పాల్గొన్నారు.

## భూమి అమ్మింది నిజమే..

## నాకు ఇంకా డబ్బులు రావాలి



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామం లోని సర్వే నెంబర్ 111,112 లో గల తన పేరు మీద రికార్డులో ఉన్న 9 ఎకరాల భూమిని కస్తూరి కృష్ణమూర్తికి 5 ఎకరాల 26 గుంటలు,నక్క జగదీశ్వర్ కు 3 ఎకరాల 14 గుంటలు అమ్మింది నిజమేనని కానీ తనకు ఇంకా డబ్బులు రావాలని గ్రామ స్తుడు నాగరబోయిన యాదగిరి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తనకు రావాల్సిన మిగిలిన డబ్బులు అడిగితే కొన్నవాళ్లకు 1 ఎకరం 10 గుంటలు భూమి తక్కువ ఉందని వారు పెద్ద మనుషులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. పెద్దమనుషులు డిపాజిట్ పెట్టమంటేతాను ఒప్పుకోలేదని తెలిపారు.తక్కువ వచ్చిన భూమినీ తన పేరు మీద పట్టా చేయాలని అప్పుడు తనకు రావాల్సిన డబ్బులు లెక్క చూసిన తరువాతవారికి ఎంత తేలిన ఇస్తానని తనకు తేలితే వారు ఇవ్వాలని అన్నారు.తాను భూమి అమ్మితే అందులో 25 లక్షలు తనకు ఇవ్వకుండా వేరే వారికి ఇచ్చి తనను బాద్యున్ని చేయడం సరియైనది కాదన్నారు. రెండు సార్లు సర్వేయర్ భూమిని కొలువడానికి వస్తే అందులోని కొంతమంది భూమిని కొలువనీయలేదని పేర్కొన్నారు. ఇప్పుడు తన భూమిని కొనుగోలు చేసిన వారు భూమిని కొలువనీయని వారితో కుమ్మకై తనను బదునాం చేస్తున్నారని ఆరోపించారు. తనకు రావాల్సిన మిగిలిన డబ్బులు తనకు ఇస్తే పెద్దమనుషుల సమక్షంలో భూమిని కొలిచి ఇవ్వడాని తాను సిద్ధంగా ఉన్నానని యాదగిరి తెలియజేశారు.

## పాత ఆల్బాక నుంచి సీతాపురం వరకు

## మంజూరు అయిన రోడ్డు పూసు వాగు పై

## వంతెన నిర్మాణం చేపట్టాలి టి,ఏ,జి,ఎస్

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం**

**జిల్లా కమిటీ సభ్యులు ఇరుప శీను**




వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలంలోని సీతాపురం గ్రామంలో రోడ్లు మరియు పూసూర్ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టి,ఏ,జి,ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఐ టి డి పి ఓ చిత్రమిస్త్రా కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టి,ఏ,జి, ఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఇరుప శీను మాట్లాడుతూ గతంలో సీతాపురం నుంచి ఆల్బాక వరకు రోడ్లు 4-2 రోడ్డుతో పాటు పూసుర్ వాగు కల్వర్టు నిర్మాణం కొరకు 3,59,000 రూ, మంజూరైనప్పటికీ ప్రారంభించలేని పరిస్థితి కనపడుతుంది ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన గాని పేద ప్రజలకు రోడ్ల నిర్మాణం వేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా వర్షాకాలం వస్తే సీతారాంపురంలో ఉన్న గ్రామ ప్రజలు వాగులు ఉండటం వలన జ్వరం వచ్చిన గాని గర్భిణీ స్త్రీలు ఉన్నాగాని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా సీతారాంపురం బావిలో బురద నీరు ఉండటం వలన పేద ప్రజలు అవే నీరు తాగి టైప్ పార్ట్ మలేరియా డెంగు లాంటి జ్వరాలు వచ్చే అవకాశాలు కూడా కనబడుతున్నాయి సుమారుగా ఆ గ్రామంలో కనీసం అధికారులు కూడా రాలేని పరిస్థితి కనపడుతుంది వెంటనే ఆ యొక్క గ్రామంలో ఉన్న ప్రజలకు సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## కొత్త తరాన్ని నిర్మించడంలో

# గురువే మొదటి పాత్ర



### గురువు అంటే వెలిగే దీపం

### తాను కరుగుతూ ప్రపంచానికి వెలుగునిస్తాడు

### ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : గురువు దీపం లాంటి వాడని తాను కరుగుతూ ప్రపంచానికే వెలుగునిస్తాడని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గురువు విద్యను బోధిస్తూ జ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థుల హృదయ సంస్కారాన్ని పెంచే ప్రయత్నం నిరంతరం చేస్తూనే ఉంటాడని అన్నారు.

విద్యార్థుల ఆలోచనలకు నడకలు నేర్పుతో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునేలా సాధన చేయిస్తాడని పేర్కొన్నారు. సాంకేతికాభి వృద్ధి పెరిగి ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు ఎంత గానో చేరువైందని నేటి ఈ గురువులు ఈ కాంకేతికతను అందిపుచ్చుకొని మరి పాఠాలు చెప్పేందుకు సద్ధమయ్యారని కొనియాడారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన కన్నూరు జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు బి. లక్ష్మారెడ్డి,, దేశరాజుపల్లి ఎంపీయుపిఎస్ స్కూల్ అసిస్టెంట్ ఎం. స్వర్ణ (బయోలజి), గూడూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ ఎల్. సంధ్యారాణి (ఇంగ్లీష్), భీంపల్లీ జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ బి.సుమ,కానిపర్తి ఎంపియుపిఎస్ స్కూల్ అసిస్టెంట్ ఏ. ప్రభాకర్ (గణితం), కమలాపూర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు కె. అన్నమ్మ, ఉప్పల్ ఎంపీపీఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జి. స్వరూప రాణి, వంగపల్లి ఎంపీపీఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సి. హెచ్. విజయ కుమారి, మర్రిపల్లి గూడెం ఎంపీపీ ఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఎ. భవాని, కమలాపూర్ టాకీస్ ఏరియా ఎంపీపీఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కె .జ్యోతి, గుండెడ్ ఎంపీయుపిఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు బి. సదానందం, కమలాపూర్ కేజీబీవీ సి.ఆర్.టి. ఎస్ ధనలక్ష్మి, శనిగరం జడ్పీహెచ్ఎస్ సి.ఆర్.పి. పి.కరుణ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగాసనా పోటీలకు

# మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



### జాతీయస్థాయిలో ఎంపిక అవడం హర్షించదగ్గ విషయం

### ప్రిన్సిపల్ డా. అనిత

కమలాపూర్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : సెప్టెంబర్ 5 నుండి 9వ తేదీలలో నిర్మల్ పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగాసనా ఛాంపియన్షిప్ లో ఫార్వర్డ్ బెండ్ విభాగంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి నక్క సమన్విత్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి గోల్ మెడల్ సాధించారు. గోల్ మెడల్ సాధించడంతో పాటు విజయవాడలో జరిగే జాతీయస్థాయి యోగాసనా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ డా. అనిత తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ డా.అనిత,ఉపాధ్యాయుల బృందం శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు పర్యవేక్షణలో మరింత శ్రమించి జాతీయస్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని పాఠశాల ప్రిన్సిపాల్ డా. అనిత ఆకాంక్షించారు. సమన్విత్ ప్రదర్శన పట్ల వారి తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## నెల్లుట్ల రమాదేవిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి కి చెందిన నెల్లుట్ల రమాదేవి సాహిత్య రంగంలో కాళోజీ పురస్కారం పొందారు.ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాదేవిని సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ మాట్లాడుతూ ముఖ్యంగా నెల్లుట్ల రమాదేవికి కాళోజి పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమన్నారు.ఆమె కార్టూనిస్ట్ తో పాటు అనేక పుస్తకాలు రచించి వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాగే గతంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం, సినారె సాహిత్యంతో పాటు అనేక అవార్డులు పొందారని తెలిపారు. ఇప్పుడు కాళోజి పురస్కారం అవార్డు రావడం వల్ల ఆమెతో పాటు శినిపల్లి గ్రామం స్టేషన్ ఘనపూర్ మండలం జనగామ జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నీల రాములు, కాంగ్రెస్ నాయకులు మేకల మల్లేశం, మామిండ్ల శ్రీనివాస్,షేక్ జానీబాబా,జంపాల శ్రీకాంత్, పొన్న మధు తదితరులు పాల్గొన్నారు.

### మానవ అక్రమ రవాణా నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య ప్రాజెక్టు మేనేజర్ చంద్రయ్య



గణపురం రూరల్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య:మానవ అక్రమ రవాణా నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య ప్రాజెక్టు మేనేజర్ చంద్రయ్య లు అన్నారు. సోమవారంరెండవ రోజు శిక్షణలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు అక్రమ రవాణా నిర్ములన లో ప్రజలందరూ భాగస్వామ్యం అయినప్పుడే సమూలంగా నివారించవచ్చని వారన్నారు.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగావై . చంద్రయ్య ప్రజల సంస్థ ప్రాజెక్టు సీనియర్ మేనేజర్ వై చంద్రయ్య మాట్లాడుతూ బి ఎన్ ఎస్, ఐటిపిఏ, పి ఓ సి ఎస్ ఓ, పిసిఎంఏ, జేజే యాక్ట్ సఖి, భరోసా, చైల్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ లక్ష్మణ్ జి సి డి వో శైలజ, జిల్లా స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ పాల్గొన్నారు.



## పాఠశాలకు బీరువాను అందజేసిన పూర్వ విద్యార్థులు



**పాలకుర్తి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రదానోపాధ్యాయురాలు పాశం శోభరాణి మరియు ఉపాధ్యాయులను పాఠశాల 2004-2005 పూర్వ విద్యార్థు లు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పాఠశాలకు బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నఊరును కన్నాతల్లిని చదువుకున్న బడిని మరచి పోకూడదని, అలాగే మీరు కూడా ఉన్నతా స్థాయికి ఎదగాలాని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు రాపాక అనిల్,జీడి నరేందర్,ముస్కు నిశాంత్,చిలివేరు గజేందర్, సముద్రాల ఆంజనేయులు,, గాదేపాక కిరణ్,ఎండి నసీరుద్దీన్ ,నరేష్,నాగేందర్, చారగొండ్ల రవి,స్వప్న, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం



**పాలకుర్తి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కన్నా గొప్పదైనదని భావితరాలను రూపొందించే బాధ్యత ఒక ఉపాధ్యాయులపై మాత్రమే ఉంటుందని పాలకుర్తి తహసిల్దార్ మోర నాగేశ్వర చారి, ఎంపీడీఓ రవీందర్ లు అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పాలకుర్తి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి మండలంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్, ప్రైవేట్ పాఠశాల,ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్నీ పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ దానిలో భాగంగా ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని మండలంలోని 23 మంది ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది . ఇద్దరు ప్రధానోపాధ్యాయులు, 8 మంది స్కూల్ అసిస్టెంట్లు, 8 ఎస్ జి టి ఉపాధ్యాయులు, ఒక వ్యాయామ ఉపాధ్యాయులు, 2 రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల నుండి ఒక్కరు పాల్గొని సన్మానం పొందినారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తహసిల్దార్ మోర నాగేశ్వర చారి,ఎంపీడీవో రవీందర్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులను గౌరవించడం సమాజంలో ఒక గొప్ప అవకాశం గా భావించాలని ఈ సన్మానం పొందిన ఉపాధ్యాయులు ఇంకా ఎక్కువ మంది విద్యార్థులకు సేవలు అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పి.రమేష్, శైలజ, అంజయ్య ,రమేష్ మరియు ఉపాధ్యాయ సంఘ బాధ్యులు బైకాని వెంకటయ్య , వీరమల్ల బాబయ్య , దాసు వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్ ,యన్. దేవేందర్ , తండ మల్లయ్య, మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల ఎంఆర్సి సిబ్బంది రమేష్ ,కిషన్ ,సురేష్, సాంబయ్య, అరుణ, సునీత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**పాలకుర్తి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)** జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ప్రతిభకు పట్టం పేరిట గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో గాయత్రి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 60 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలకుర్తి మండలం నుంచి ఇమ్మడి అశోక్,తమ్మి దిలీప్,బొగ్గారపు శ్రీనివాస్, తమ్మి మధు లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పాలకుర్తి మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ గురువు అనేది కేవలం బోధించే వ్యక్తి కాదు.జ్ఞానదీపం వెలిగించి, సమాజ భవిష్యత్తుకు దారి చూపే మహనీయుడు.ఈ భావాన్ని సార్థకం చేస్తూ ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు.జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అర్హులైన ఆర్యవైశ్య ఉపాధ్యాయులను సత్కరించడం ఒక పుణ్యకార్యం.ఉపాధ్యాయుల కృషిని గుర్తించి గౌరవించడం ద్వారా మహాసభ గురువుల గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తోంది.ఈ మహత్తర కార్యక్రమానికి ఆవిష్కర్తగా నిలిచిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ సంఘంలో కొత్త ఊపిరి పోస్తూ ఎన్నో సృజనాత్మక కార్యక్రమాలతో ఆదర్శ నాయకత్వాన్ని చూపుతున్నారు. సంఘ గౌరవాన్ని కాపాడుతూ, భవిష్యత్తుకు కొత్త దిశగా తీసుకెళ్తున్న ఆయన సేవలు నిజంగా ప్రశంసనీయమని అన్నారు.ఉపాధ్యాయుల గౌరవమే సమాజ గౌరవం అనే భావనతో ఈ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మరింత అర్థవంతంగా మార్చిన ప్రమోద్ కు పాలకుర్తి మండలం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగమళ్ల సోమేశ్వర్, జిల్లా మహిళా విభాగం కోశాధికారి తమ్మి స్రవంతి, మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు ఇమ్మడి వీరమణి, మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, కోశాధికారి వనమాల శ్రీనివాస్, అదనపు కార్యదర్శి పబ్బా సంతోష్, మండల ఆర్యవైశ్య సంఘం సలహాదారుడు తమ్మి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడు బుర్ర యాకయ్యకు సత్కారం



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 8** మహబూబాబాద్ జిల్లాలోని శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నటువంటి బయ్యారం మండలానికి చెందిన బుర్ర యాకయ్య ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రశంస పత్రంతో పాటు మెమొంటోను జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండు మురళి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మదర్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్నీ నింపుతూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ క్రీడారంగంలో అనేక మంది విద్యార్థులను ప్రతిభవంతులుగా తయారు చేశారని తెలిపారు.పాఠశాల అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు యాకయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.వరుసగా రెండవసారి జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎన్నికవ్వడంపట్ల బయ్యారం పేరును జిల్లా స్థాయిలో నిలపడం గ్రామానికి నిజమైన గౌరవం అని పలువురు అభినందనలు తెలియజేశారు.

## వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు




**కొడకండ్ల, సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య)** ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజూన కొడకండ్ల మండలం లోని రామవరం గ్రామానికి చెందిన కీ,శే,మందుల ప్రశాంత్, జన్మదిన సందర్భంగా ప్రేమసదన్ వృద్ధాశ్రమంలో అన్నదానం మరియుఆరువేల రూపాయల నిత్యవసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది. కీ,శే మందుల ప్రశాంత్ పదినెలల క్రితం మోడల్ స్కూల్ ఎదురుగా బైక్ స్కిడ్ అయిఅకస్మికంగా మరణించడం జరిగింది.ఈ రోజుతన పుట్టినరోజు కావడంతో తనతో పాటు కలిసి చదువుకున్న ప్రాణ స్నేహాతులు ప్రేమ సదన్ వృద్ధాశ్రమంలో తన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించి,యాభై కేజీల బియ్యం,ఐదు కేజీలు వంట నూనె,మూడు కేజీల చికెన్ మొదలగు నిత్యవసర సరుకులను ఆశ్రమానికి అందించడం జరిగింది.. అనంతరం స్నేహితుని ఫోటోకి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దపూడి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ఒక్కరు పుట్టినరోజు, పెళ్లిరోజు,పండుగ రోజులు సందర్భంగా ఇలాంటి వృద్ధ, అనాద ఆశ్రమాలకు వెళ్లి తోచినసాయం,అన్నదానం, వస్తుదానం,ఆర్థిక సాయం ఎవరికి తోచిన విదంగా వాళ్ళు సాయం చేయాలనీ పిలుపు నిచ్చారు,ఆశ్రమాల్లో ఉన్న వృద్ధుల పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని కొడుకులు, కూతుర్లు ఉన్న కూడా ఇలాంటి దుస్థితి ఏర్పడిందని తెలియజేస్తూ గ్రామాల్లోఉన్నయువత పార్టీల పేరుమీద,ఫంక్షన్ ల పేరు మీదవేలు,వందలు వృధాగ ఖర్చు చేయకుండా ఇలాంటి వృద్ధాశ్రమాలకు వెళ్లి అన్నదానం, వస్తు దానం, తోచిన ఆర్థిక సాయం చేయడం వల్ల పుణ్యం మరియు ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, అరవింద్, సంతోష్,సిద్ధార్థ్, బన్నీ, నరేందర్,అరవింద్ సిబ్బంది పాల్గొన్నారు.

# సహస్ర ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

## - బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సహస్ర ఫౌండేషన్

**కొత్తగూడ సెప్టెంబర్ 08 (మేజర్ న్యూస్ (సూర్య)** ఇటీవద అనారోగ్య కారణంగా మృతి చెందిన వెంపెల్లి సందీప్ కుటుంబానికి అండగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెయింటర్ దాసరి శ్రీనివాసులు ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు హరిబాబు పక్షాన నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థికసహాయాన్ని బాధిత కుటుంబానికి సహస్ర ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా మాట్లాడుతూ. ఆపదలో ఉన్న



వారిని ఆదుకోవడం మానవత్వమని తోటి వారికి సహాయం చేయడంలోనే తృప్తి ఉంటుందని ఎన్నో ఏళ్లుగా సహస్ర ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవాకార్యక్రమాలు చేస్తున్నారన్నారు గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా పట్టణాలలో సైతం అనాధ పిల్లలను, పేద విద్యార్థులకు వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు సమాజసేవలో కూడా పాలుపంచుకోవడం గొప్ప విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్, సాయి, చింటూ, శివరాజ్, ఐజేయూ జిల్లానాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి గంగిశెట్టి.రాకేష్ వర్మ, తీగల ప్రేమ్ సాగర్, నరేష్, ముఖ్యసలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేశ్వర్లు, ఏజాజ్అలీ, అశోక్, గ్రామపెద్దలు కంగాల నాగేశ్వరావు, ఏంపల్లి నాగేశ్వరావు,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు ప్రశాంత్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలు

# రైతులకు మరణ శాసనంగా మారుతున్నాయి

## - ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సాయిలు
## - రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత




**నెల్లికుదురు సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య)** కేంద్రప్రభుత్వం అనుసరించే రైతు వ్యతిరేక విధానాలు రైతులకు మరణ శాసనంగా మారు తున్నాయని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యా లయంలో తహసిల్దార్ చందా నరేష్ కి కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చాజాతీయ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు వినతిపత్రాన్ని ఏ ఐ కె ఎమ్ ఎస్ నాయకులు అందజేశారు.అనంతరం సాయిలు, సైదులు, స్వామి సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను నెరవేరుస్తామని ఆగస్టు 15న ఎర్రకోటపైచేసిన వాగ్దానాలు నాలుగు రోజులు గడవగానే టాక్స్ రద్దుచేసే నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమని, దీని కారణంగా భారతదేశంలో పత్తి పండించే 60 లక్షలమంది రైతులు తీవ్రంగా నష్టపోతారని, తిరిగి ఆత్మహత్యల పరంపర కొనసాగడానికి బాట వేసినట్లుఅవుతుందని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, పండించిన పంటకు స్వామినాథ కమిషన్ సిఫార్సుల మేరకు 50 శాతం కలిపి10075ధర ఇవ్వాలని అన్నారు. ఎరువుల మార్కెట్ సంక్షోభాన్ని నివారించి బ్లాక్ మార్కెట్ ని అరికట్టి రైతులకు సరిపడాయూరియా అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర వెంకన్న,మంగీలాల్,శ్రీను, మంగి, కౌసల్య, సరోజన, రాములమ్మ,భూక్య వెంకన్న, సీతారాం, గణేష్ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం




**పాలకుర్తి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)** ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని, ప్రతిరోజూ విద్యార్థి స్థాయికి తగిన పాఠ్యాంశం బోధించడంద్వారా విద్యార్థుల అభిమానాలను పొందుతారని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా జరిగిన గురుపూజ కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు బోధించడం ద్వారా విద్యార్థులలో ఆశించిన సామర్థ్యాలు సాధించవచ్చని, ప్రణాళిక యుతంగా ప్రతిరోజు సంసిద్ధులు కావాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, శారీరక మానసిక అభివృద్ధిని సాధించాలన్నారు. ఇందుకు ఉత్తమ ఉపాధ్యాయుల యొక్క స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలిపారు.గురువులను గౌరవించడం ద్వారా విద్యార్థులకు చక్కటి జ్ఞానము క్రమశిక్షణ నైతిక విలువలు పాఠశాలలో అలవాడతాయన్నారు. ఉన్నత పాఠశాలలోని 22 మంది ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, స్టాఫ్ సెక్రటరీ గుగులోత్ బలరాం,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 8.** బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట ఉమ్మడి గ్రామపంచాయతీలో గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి అధ్యక్షతన ఇందిరాగాంధీ సెంటర్ లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదిన వేడుకలు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ప్రవీణ్ నాయక్ చేతుల మీదుగా బర్త్ డే కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,వారితో పాటు ఉమ్మడి గ్రామపంచాయతీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు,మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ నెంబర్లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో
# కలెక్టర్ సుడిగాలి పర్యటన

**రైతులకు యూరియా పంపిణీ సరళి పరిశీలన..**
**స్టాక్ రిజిస్టర్ల తనిఖీ..**
**కేజీబీవీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**
**స్టోర్ రూమ్ పరిశీలన..**
**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..**
**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు ఆదేశం..**
**అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్...**



**కేసముద్రం, సెప్టెంబర్ 8:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం కేసముద్రం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపిణీని స్వయంగా పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ అన్నారు. క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కె.జి.బి.విని తనిఖీ చేసి స్టోర్ గదిని పరిశీలించి నాణ్యమైన వంట పదార్థాలతో విద్యార్థులకు వంట వండి పెట్టాలని అన్నారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉంటూ ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలని వైద్యులను సిబ్బందిని ఆదేశించారు. రోగులకు సరిపడా మందులు అందుబాటు లో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై టీచర్లు ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ వహించలన్నారు. ఇట్టి తనిఖీ లో కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్, మండల ప్రత్యేక అధికారులు, వైద్యాదికారులు, తదితరులు ఉన్నారు.





## ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ అవగాహన సదస్సు



**వరంగల్, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య :** ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జయ నర్సింగ్ కాలేజీలో నర్సులకు ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ డా. అజయ్, డాక్టర్ మౌనిక లు పాల్గొన్నారు. సదస్సు కు ముఖ్య అతిథులుగా హాజరైన కాలేజీ ప్రిన్సిపాల్ ప్రియో బాల , అసోసియేట్ ప్రిన్సిపాల్ సుధారాణి , అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి నర్సింగ్ విద్యార్థులకు ఫిజియోథెరపీ ప్రాధాన్యతను, ఆసుపత్రుల్లో దాని ఉపయోగాలను వివరించారు. నర్సింగ్ విద్యార్థులు ప్రశ్నలు అడిగి సూచనలు స్వీకరించారు.మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ రోగుల పునరావాసంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. దీని ద్వారా రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు.

## స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ పై ఉపాధ్యాయులకు శిక్షణ..



**కేసముద్రం,సెప్టెంబర్ 8:** కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు సోమవారం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్ వి ఆర్)-2025-26 అనే అంశం మీద మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయు లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. అన్ని పాఠశాలల్లో నూతన విద్యావిధానం అనుసరించి నీటి సౌలభ్యం,టాయిలెట్స్, ఇంకుడు గుంతల నిర్మాణం,శుభ్రమైన పాఠశాల ఆవరణ ,చేతి శుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం వలన విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గించడం,విద్యార్థుల్లో విధుల పట్ల అవగాహన, నైపుణ్యాలను మెరుగు పరచడం,విలువలు పెరిగి ప్రవర్తనా మార్పులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందేల రాజు,పోటు నరసింహ రెడ్డి, బీరం జనార్ధన్ రెడ్డి,రిసోర్స్ పర్సన్స్ వట్నాల సత్యనారాయణ, వెలమల భాస్కర్, వనపర్తి అశోక్, మండలంలోని అన్ని ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ స్కూల్, ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు - ఆలయాల సంప్రోక్షణ



**పాలకుర్తి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయములో సంపూర్ణ చంద్ర గ్రహణం అనంతరం సోమవారం అర్చకులు గణపతిపూజ,పుణ్యాహవాచనం నిర్వహించి ప్రధాన ఆలయము మరియు ఉప ఆలయాలను సంప్రోక్షణ చేసిన తరువాత భక్తులకు యధావిధిగా దర్శనాలు ఆర్జిత సేవలు కల్పించడం జరిగింది ఈ కార్యక్రమములో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్ డెంట్ వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి

## - స్థానిక సంస్థల ఎన్నికలె లక్ష్యం
## - బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భాస్కరాచారి

**పెద్దవంగర: సెప్టెంబర్ 8: (సూర్య న్యూస్)** స్థానిక సంస్థ ఎన్నికలే లక్ష్యంగా ఇంటింటికి బిజెపి ప్రచారంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కట్టొజు భాస్కరాచారి పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవాస్ యోజనలో భాగంగా సోమవారం రోజున పెద్దవంగర మండల కేంద్రంతోపాటు ఉప్పరగూడెం, ఎల్బి తండా, చిట్యాల, కిష్టు తండా, బొమ్మకల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ జిల్లా ఎస్టీ మోర్చా నాయకుడు ధరావత్ శ్రీను నాయక్ ప్రవాసిగా పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, గ్రామస్తులతో రచ్చబండ కార్య క్రమంలో పాటు చాయ్ పై చర్చ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముఖేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, కార్యదర్శి సుధాకర్, శంకర్, కిరణ్, బాలు, దాసు, శ్రీకాంత్, సాయి, చరణ్, గణేష్ పాల్గొన్నారు.



# ప్రశాంతంగా కొనసాగిన యూరియా పంపిణీ

## - అధికారుల పర్యవేక్షణలో యూరియా తీసుకున్న రైతులు

**నెల్లికుదురు సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య)** రైతులకు అందించిన టోకెన్ల ఆధారంగా అధికారుల పర్యవేక్షణలో ఎటువంటి తొక్కేసటలాట లేకుండా ప్రశాంతంగా ఏరియా కంపెనీ కొనసాగింది.సోమవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో టోకెన్లు తీసుకున్న మండల పరిధిలోని రైతులపట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, కౌలు చేస్తున్నట్లయితే కౌలు రైతు జిరాక్స్లతో క్యూలైన్ లుపాటించి, పిఎసిఎస్ పరిధిలోని అట్ట పాస్బుక్ సీరియల్ ప్రకారం ప్రశాంతంగా యూరియాను పంపిణీచేశారు.ఇప్పటి వరకుసుమారు 18 వేల మంది రైతులకు 43400 బస్తాలుపంపిణీ చేశామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా ఎకరంకంటేఎక్కువగాసాగు చేస్తున్న రైతులు కేవలం ఒక బస్తా యూరియాతో ఎలా వ్యవసాయం సాగవుతుందని రెండు లేదా మూడు బస్తాల యూరియా పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ డిఎస్పి మోహన్, మానిటరింగ్ ఆఫీసర్ రమేష్, తాసిల్దార్ చందా నరేష్,మండల ప్రత్యేక అధికారి మరియన్న, ఎంపీడీవో సింగారపు కుమార్, ఎస్సై సిహెచ్ రమేష్ బాబు, పిఎసిఎస్ సీఈవోలు కాయిత శ్రీనివాస్,పులి సుభాష్, పంచాయతీ కార్యదర్శులు వేద రాజేష్, శరత్,అశోక్, ఏఈఓ వల్లపు ప్రవీణ్, చందన, ప్రతిభ, మణికంఠ, భవాని, పిఎసిఎస్ సిబ్బంది పడాలపూర్ణ, సురేషు, నగేష్, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి నాయక్, ఉపేందర్, జెల్లరవి, మంగి గీత పాల్గొన్నారు.



# వృత్తి నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 08(మేజర్ న్యూస్ సూర్య):** మహిళలు వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకోవడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కాళ్లపై తాము నిలబడ్డామనే ఆత్మవిశ్వాసం కలుగుతుందని ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య అన్నారు. సోమవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో వృత్తి నైపుణ్యంలో శిక్షణను పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో మహిళలకు 30 రోజుల బ్యూటిషన్ కోర్స్, జూట్ బ్యాగుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వృత్తి నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోడానికి ఇలాంటి శిక్షణలు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కిమ్స్ బ్యూటీషియన్ ట్రైనింగ్ కాలేజ్ డైరెక్టర్ నరేష్, శిక్షకురాలు గంజి అనూష, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి ఇంటి కల ఇందిరమ్మ ఇల్లుతో నెరవేరింది

## - ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సరూప



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 08 (మేజర్ న్యూస్) సూర్య :** మహబూబాబాద్ జిల్లాలోఎమ్మెల్యే డాక్టర్ భూక్యమురళి నాయక్ నాయకత్వంలో 15వ వార్డు పరిధిలో రెడ్డినాయక్ కాలనీలో సోమవారం ఓర్స్ సరూప భర్త మోహన్ ఇంటికి ఇందిరమ్మ వార్డ్ ఆఫీసర్ శ్రావణ్ ఇంటి ప్రారంభోత్సవానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. అనంతరం ఓర్స్ సరూప భర్త మోహన్ మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల నుంచి ఇల్లు కట్టుకోవడం ఒక కల కలగానే ఉండేదని అది ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు తో ఎంతో సంతోషంగా ఉందని మా కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మరియు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గూగులోతు వెంకట్ నాయక్, 15 అవార్డు ఇంచార్జ్ సంపంగి రామచంద్ర, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే, మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నూర్ విజయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లి దుర్గేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి మహేష్, వెంకటేష్, సంపతు, రాము, బోస్, మత్తు లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చల్లా జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):** సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ అధ్యక్షతన మండల కేంద్రంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ నత్తి సుధాకర్, బి ఆర్ ఎస్ రాష్ట్ర విద్యార్థి విభాగం అర్షం మధూకర్, మండల మాజీ కోఆప్షన్ మెంబర్ లు ఎం డి అంకుష్, ఎండి రహీముద్దీన్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు సావూరే కమలా రాజేశ్వరరావు, అర్షం బలరాం, మచ్చిక యాదగిరి, రంపిసా మనోహర్, మాజీ వార్డు నంబర్లు కొమ్ము కుమారస్వామి, రేవూరి ప్రవీణ్ రెడ్డి ,,మండల మాజీ రైతు కోఆర్డినేటర్ భాష బోయిన సాగర్,,మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్ష,కార్యదర్శిలు,సీనియర్ నాయకులు పొగాకుల సంతోష్, డా. భాష బోయిన పైడి, పెరుమాండ్ల బిక్షపతి, పెరుమాండ్ల దయాకర్, భాష బోయిన సదానందం, మందా రవి ,వీర్ల శ్యాం, బగ్గీ అశోక్, పెరుమాండ్ల కొర్నెల్, కోగిలా రవీందర్, నాగెల్లి రాజు, కొమ్ము పూర్ణచందర్ ,కోరే రమేష్, ఎర్రన్న ,బొంబాయి బిక్షపతి , యూత్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టోకెన్లు పొందినవారు మాత్రమే సొసైటీ కార్యాలయానికి రావాలి

### - సీఈఓ కత్తుల వెంకన్న

### - సరిపడ జిరాక్స్ తీసుకొని రావాలని రైతులకు సూచన



**నెల్లికుదురు సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య)** వరుసగాసాగుతున్న యూరియా పంపిణి కార్యక్రమంలో టోకెన్లు పొందిన రైతులు మాత్రమే సొసైటీ కార్యాలయానికి రావాలని సీఈఓ కత్తుల వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరామగిరి సొసైటీ కార్యాలయంలో సీఈఓ మాట్లాడుతూ రేపు యూరియా పంపిణీ చేసేవద్దకుటోకెన్లు పొందినవారు పట్టాపాస్ బుక్ లో జిరాక్కు, ఆధార్ కార్డుజిరాక్కు తీసుకొనిరావాలని,అలా కాకుండా రైతులందరూ ఒకేసారి వస్తే తోక్కిసలాటకు గురవుతారని అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాలమేరకు ఇకపై కొత్తగా టోకెన్లు ఇవ్వడంజరగదని గ్రామ సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాలకు పట్టాపాస్ బుక్ సీరియల్ నెంబర్ ప్రకారం వచ్చిన యూరియా స్టాక్‌ను బట్టి గ్రామాల వారిగా ముందుగానే సర్కులేట్ చేయబడతాయని అన్నారు.కౌలు చేస్తున్న రైతులకు కూడావారిఆధార్ జిరాక్స్ తో పాటు పట్టాదారుని నాగార్జున కూడా తీసుకొని రావాలని సూచించారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి: డా. ప్రదీప్ రెడ్డి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 08(మేజర్ న్యూస్ సూర్య):** ప్రతి ఒక్కరూ విధిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బేడ బుడగ జంగాల కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ విష జ్వరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో డెంగ్యూ నివారణ కోసం నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సమీప ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుందన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఏ రకమైన అనారోగ్య సమస్యలు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. అర్హత లేని వ్యక్తుల వద్ద వైద్యం చేయించుకోవడం ప్రాణాంతకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కళ, ఆరోగ్య కార్యకర్త రాజు, ఆశా కార్యకర్తలు జ్యోతి, రజిని, గంగ జమున పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

### - నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బుర్ర సమ్మయ్య గౌడ్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 08(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సోమవారం కల్లుగీత కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా బుర్ర సమ్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కుమారస్వామి గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వంగ శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శిగా గోపగాని సుమన్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్, సలహాదారులు తాళ్లపల్లి సదానందం గౌడ్, గుర్రపు రమేష్ గౌడ్, జాన సారయ్య గౌడ్, జాన రమేష్ గౌడ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బుర్ర సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ కార్మిక సంఘం సంక్షేమం కోసం కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన గౌడ కులస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సారా వెంకటేష్ గౌడ్, మంద రమేష్ గౌడ్, తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

## సాదుల శ్రీనివాస్ కుటుంబానికి జేఏసీ చైర్మన్ డోలి,చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

**కేసముద్రం, సెప్టెంబర్ 8:** మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ సాదుల శ్రీనివాస్ తల్లి సాదుల రామ నర్సమ్మ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న మానుకోట జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ సోమవారం సాదుల శ్రీనివాస్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం నిత్యావసర సరుకులు పంపిణీ



**దేవరుప్పుల సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య):** చిన్ననాటి స్నేహితుడి జ్ఞాపకార్థం స్నేహితులంతా ఏకమై ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ వృద్ధ శరణాలయంలో అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి స్నేహభావాన్ని చాటుకున్నారు. కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మందుల ప్రశాంత్ గత పది నెలల క్రితం ప్రమాదంలో మరణించాడు. సోమవారం స్నేహితుడి జన్మదినాన్ని గుర్తుచేసుకొని అతని జ్ఞాపకార్థంగా దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ప్రేమా సదన్ అనాథ వృద్ధ శరణాలయంలో అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితుడు మందుల ప్రశాంత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అతనితో గడిపిన జ్ఞాపకాలను నెమరువేసుకొని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్న కుమార్ చిన్ననాటి మిత్రులు గణేష్ అరవింద్ సంతోష్ సిద్ధార్థ్ బన్నీ నరేందర్ అరవింద్ ఇతర మిత్రులు వృద్ధాశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులతో సమావేశం


### - ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా

### - కొత్తగూడ ఎం పి డి ఓ. రోజా రాణి



**కొత్తగూడ సెప్టెంబర్ 08 (మేజర్ న్యూస్ (సూర్య)** జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని ఎం పి డి ఓ రోజా రాణి తెలిపారు. సోమవారం రోజున గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం పి డి ఓ రోజా రాణి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని అన్నారు.

## ఉత్తమ ఎంఈఓ ను సన్మానించిన ఉపాధ్యాయులు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 08 (మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా స్థాయిలో ఇటీవల ఉత్తమ ఎంఈఓ గా అవార్డు అందుకున్న భీమదేవరపల్లి మండల ఎంఈఓ సునీతా రాణిని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. సోమవారం మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పుల్ల ప్రభావతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎంఈఓను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఎంఈఓ గా అవార్డు రావడం మండలానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామానుజం, సుకన్య, రాధిక, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# దామెర మండల కేంద్రంలో చల్లా జన్మదిన వేడుకలు

**దామెర: సూర్య(మేజర్ న్యూస్)** పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు దామెర మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గండు రామకృష్ణ మరియు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ముద్దసాని సహోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సహోదర్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే రోజులు బి ఆర్ ఎస్ పార్టీవేనని, స్థానిక ఎన్నికలలో మనదే గెలుపు అన్నారు. రైతులకు యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అనీ మండిపడ్డారు. యూరియా కోసం చెప్పుల లైన్లు కనబడుతున్నాయని, మళ్లీ పాత రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి సైతం వెనుకాడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జెడ్పి టిసి,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మాలల అస్తిత్వాన్ని ఎవరు దెబ్బతీయలేరు

- జీవో 99 ని వెంటనే రద్దు చేయాలి
- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్
- మరిపెడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన

**మరిపెడ,సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం మాలల పట్ల సవతి ప్రేమను చూపిస్తుందని,వారి అభ్యున్నతికి ఆటంకంగా మారిన జీవో 99 ని వెంటనే రద్దు చేయాలని మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ డిమాండ్ చేశారు.జాతీయ మాల మానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు మరిపెడ పట్టణ కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మడి ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ఎదుట జీవో 99 ప్రతులను తగులబెట్టారు.ఈ జీవో జారీలో అందరి ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉన్నందున తక్షణమే జీవో ఉపసంహరించుకోవాలని క్యాంపు కార్యాలయంలో జాతీయ మాల మహానాడు తరపున వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా చిట్టిమల్ల మహేష్ మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో 99 వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు 22 నుంచి తగ్గించాలని అదేవిధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బ తీయాలని ఎవరు చూసినా వారిని పాతాళంలో తొక్కడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితో పాటు అనేక కార్యక్రమాలు రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర్గుల వెంకన్న,టీ.రమేష్,కె. వసంతరాజు, రవీందర్, టీ.వీరన్న, గుమ్మడి రమేశ్, జీ.వీరన్న, కె.సందీప్,శేఖర్, బి.ఉపేందర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీలపై దుష్ప్రచారలు మానాలి

## - ఎల్ జేఏసీ జిల్లా కన్వీనర్ భిక్షపతి నాయక్

**తరిగొప్పుల సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య** తరిగొప్పుల మండల కేంద్రంలో మండల నాయకుడు జుమ్లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్ జేఏసీ జిల్లా కన్వీనర్ భిక్షపతి నాయక్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎంపీ సోయం బాబురావు సుప్రీంకోర్టులో ఎస్టీ జాబితా నుంచి లంబాడీ(బంజారా)లను తీసివేయాలని కేసు వేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. బ్రిటిష్ పరిపాలన కాలంలోనే 1871లోని క్రిమినల్ ట్రైబ్స్ ఆక్ట్ లోని లంబాడీలను గిరిజనులుగా గుర్తించారని తర్వాత కాలంలో నిజాం పరిపాలనలో జనగణన జరిగినప్పుడు లంబాడి బంజారాలను గిరిజన జాబితాలో ఉన్నారని, వారికి వాటి సంబంధించి పూర్తి ఆధారాలు ఉన్నాయని భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడే నాటికి మద్రాసు రాష్ట్రంలో నుండే లంబాడీల ఎస్టీ స్టేటస్ ని కొనసాగించడం కోసం దీనిపై రాజ్యాంగ బద్ధంగా 342 ఆర్టికల్ ద్వారా,భారత చట్టం 108/1976 (సరిహద్దులను చెరిపివేసే) ద్వారా అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గిరిజన జాబితాలో చేర్చడం జరిగిందన్నారు . ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో కొంతమంది రాజకీయ లబ్ధి కోసం కుట్రలు చేస్తున్నారని అవస్తవాలను ప్రచారం చేస్తే వారికి తగిన బుద్ధి చెప్తామని, ఈ విషయాల పైన రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా, హైదరాబాద్ కేంద్రంగా లంబాడీల సింహగర్జన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అంతేకాక నేడు ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అదాలత్ టాను నాయక్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహిస్తున్న శాంతి ర్యాలీ కి పెద్ద ఎత్తున లంబాడీ సోదరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ లు కొర్ర రాజేందర్ నాయక్, దరావత్ రాజు నాయక్, నాయకులు జుమ్లాల్ నాయక్, భూక్యా రవి నాయక్, జయరాం, భీమా, ధనుష్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య** బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు..సోమవారం తోపన గడ్డ తండాలో మాజీ సర్పంచ్ బానోతు శ్రీనివాస్ తల్లి బానోతు లాలీ మరణించారు.విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళు లర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రేస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్,గ్రామ కాంగ్రేస్ అధ్యక్షుడు బానోత్ విజయ్ సింగ్,లింగగిరి మాజీ సర్పంచ్ లు బొమ్మనపెల్లి గణేష్, మాదారపు భాస్కర్,మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి, శంకరం తండా మాజీ సర్పంచ్ భద్రు, అధ్యక్షుడు చిందం కుమార్,ఉపాధ్యక్షుడు సురేష్,మాజీ ఎంపిటిసి బూడిద వెంకన్న, మల్లం సాగర్ గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు శివ,జయరాం,సూర్య లక్ష్మ, కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ హై స్కూల్‌కు బీరువాలు బహుకరణ




**కమలాపూర్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య :-** కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన జక్కుల నవీన్ ఇటీవల తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ఫీల్డ్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం సాధించిన సందర్భంగా జక్కుల నవీన్ తను చదువుకున్న పాఠశాలకు సాయం అందించాలనే సంకల్పం తో జక్కుల ఐలయ్య - సుశీల జ్ఞాపకార్థం రెండు బీరువాలను పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం జ్ఞానాన్ని అందించిన పాఠశాలకు సాయం అందించడం గొప్ప విషయం అని నవీన్ ఉద్యోగ పరంగా గొప్ప స్థాయిలో ఉండాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు. నవీన్ చేసిన మంచి పనికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జక్కుల కొమురయ్య,జక్కుల రాజు,అలుగు రాజు,పింగిలి వినయ్, మొండెద్దుల పవన్ కళ్యాణ్, పసునూటి రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి

## - బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ యాదవ్




**బచ్చన్నపేట సెప్టెంబర్ 8 (సూర్య న్యూస్ )** బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో సంపర్క్ అభియాన్ యోజన కార్యక్రమాన్ని ఇంటింటికీ నిర్వహించారు.బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ యాదవ్ రావడం జరిగింది, వారు మాట్లాడుతూ పేదల ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని ప్రతి పథకం పేద ప్రజలకు అందే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పేదల కోసం జీఎస్టీ నీ తగ్గించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రతి గ్రామంలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకాన్ని గడపగడపన తెలియజేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల ఉపాధ్యక్షులు చక్రపాణి,జిల్లా నాయకులు బేజాడి సిద్ధులు, చంద్రమౌళి, మండల సీనియర్ నాయకులు కురెళ్ళ వెంకట్ రెడ్డి,రాము,బాలరాజు మరియు మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చల్లా జన్మదిన వేడుకలు



**నడి కూడ సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య** పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు)ఆధ్వర్యంలో నడికుడ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు)మాట్లడుతూ పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృధి చేసిన నాయకుడు, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, నాయకుడన్న పదానికి నిలువెత్తు రూపం, నేటి యువతరానికి ఆదర్శం, రాజకీయాల్లో మచ్చ లేని జనహృదయ నేత అని,కార్యకర్త కి అపద అంటే నేను ఉన్నా అంటూ అండగా ఉండే నాయకుడు అని కొనియాడారు సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో




జరుపుకుంటూ అష్ట ఐశ్వర్యాల తో ఉండాలి అని ప్రార్ధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి , మచ్చ రవీందర్ సుధాటి వెంకటేశ్వర్ రావు ,నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు ,మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి రావుల కిషన్ మండల యూత్ నాయకులు ముస్కే రాము ,గుడికంధుల శివ దురిశెట్టి వెంకటేష్ , తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి బియ్యాలా ప్రశాంత్ రావు ,కౌకొండ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్ రాయపర్తి మాజీ సర్పంచ్ రావుల సరితరాజిరెడ్డి ,ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల అధ్యక్షులు డైగ రాజు గరు శ్రీనివాస్ ఇల్లందుల నాగరాజు యూత్ నాయకులు నాయకులు నారగాని రాకేష్ ,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం

- ప్రతినెల సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందిస్తున్నాం..
- నియోజకవర్గ అభివృద్ధికి రూ.400 కోట్లు
- గ్రామ సమస్యల పరిష్కారానికి అధికారులు నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలి
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రామచంద్రనాయక్

**మరిపెడ,సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద బడుగు బలహీన వర్గాలకు సకాలంలో సంక్షేమ అందుతుందని, నిరుపేదలకు ఆసరా అవుతున్న సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రతి నెల అందజేస్తున్నట్లు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో చిన్న గూడూరు 7, మరిపెడ 18 మండలాలకు సంబ ంధించి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గానికి రూ.400 కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.నీరు పేదలకు ఆసరా గా ఉన్న కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అత్యధికంగా డోర్నకల్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ఎఫ్ చెక్కులు అందించడం జరిగిందన్నారు. గత పాలనలో కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారని, కాంగ్రెస్ పాలనలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తోందన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులు, అధికారులు కలసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని శాఖల అధికారులు గ్రామాలవారిగా అభివృద్ధి కార్యక్రమాలు లిస్ట్ చేసి ప్రజలకు వివరించాలి అన్నారు.దీపావళి సంక్రాంతి మధ్యలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలు ఎంపిక అవుతాయన్నారు. అదే విధంగా పెన్షన్ల పెంపు నూతన పెన్షన్లు ఉగాది తరవాత ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నూకల అభినవరెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,మాజీ సర్పంచ్ రాంలాల్, సీనియర్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, నాయకులు భూక్య కృష్ణ,షేక్ అబ్జల్,సూరబోయిన ఉప్పలయ్య, నల్లు శ్రీకాంత్ రెడ్డి,బొడ్డు వెంకన్న, రవికాంత్,జాటోత్ సురేష్, విజయ్,వాంకుడోత్ రవి, తాసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విజయానంద్,సిడిపిఓ ఎల్లమ్మ, పాల్గొన్నారు.



## "శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో సంప్రోక్షణ, అభిషేకాలు"



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 08):-** సంపూర్ణ చంద్రగ్రహణ శుద్ధిలో భాగంగా శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశేష అభిషేక, స్నపన, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానార్చకులు మోహనకృష్ణ భార్గవ నేతృత్వంలో తెల్లవారుజామున పుణ్యఃవచనంతో సంప్రోక్షణ జరిపారు. అనంతరం సుప్రభాత సేవతో శ్రీ సీతారామచంద్రస్వామి వారల మూలమూర్తులకు పంచామృత ఫలరస విశేష స్నపన నిర్వహించారు. అనంతరం అలంకరణ, ఆరాధన, అష్టోత్తర శతనామార్చనలు, మహానీరాజనం సేవా కైంకర్యాలు నిర్వహించారు. సోమవారం కూడా కలవడంతో శ్రీ రామనాథ స్వామి వారికి భక్తులు చేతుల మీదుగా రుద్రాభిషేకం జరిపారు. భగవన్నామ స్మరణ, వేదమంత్రాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో సంప్రోక్షణ పూజా క్రతువులు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ గౌరవాధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, కందాడి యాదగిరి, మల్లారెడ్డి, రాంబాబు, చంద్రమౌళి, సిద్ది రెడ్డి, పోచన్న పాల్గొన్నారు

## మాస్టర్ ప్లాన్‌లో కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని చేర్చకపోవడంపై జనగామ ఎమ్మెల్యే డా. పల్లా ఆగ్రహం



**జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 08):-** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చుకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలోని ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టిందని, కానీ ప్రతి ఏటా కొమురవెల్లి మల్లన్న ఖజానా నుంచి రూ.6 కోట్లు సీజీఎం రూపంలో సర్కారు పన్ను వసూలు చేస్తున్నప్పటికీ, రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటైన కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చోటు ఇవ్వకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక గర్వకారణమైన ఈ పవిత్ర క్షేత్రాన్ని విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కోట్లాది భక్తులు దర్శనం కోసం వచ్చే ఈ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో చేర్చకుండా పక్కన పెట్టడం, భక్తుల మనోభావాలను అవమానపరచ డమేనని అన్నారు.ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో తక్షణమే చేర్చాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కొనే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### - జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



**మరిపెడ,సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):** యూరియా కోసం సొసైటీల వద్దకు వచ్చే రైతులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని,ఎండ నుంచి ఉపశమనం పొందటానికి షామియానాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సూచించారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ పిఎసిఎస్ సొసైటీని సోమవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సందర్శించారు.యూరియా సరఫరా గురించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.యూరియా పంపిణీ సజావుగా నడుస్తుందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి కిరణ్,వ్యవసాయ అధికారి వీరా సింగ్,సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,ఎస్ హెచ్ ఓ బొలగాని సతీష్, తదితర సిబ్బంది ఉన్నారు.

# డిజిటల్ ప్రపంచాన్ని ఉపయోగించుకోలేని వాడే నిజమైన నిరక్షరాస్యుడు



## - డీఈవో రంగయ్య నాయుడు

**చెన్నారావుపేట ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ సూర్య..** వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శారదాబాయి అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపన్యాస పోటీలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఆకుల సాత్విక ప్రథమ స్థానాన్ని 10వ తరగతి విద్యార్థి కల్లపు హరిప్రియ ద్వితీయ స్థానాన్ని పొందారు. వీరికి గైడ్ టీచర్లుగా పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా డిఇఓ రంగయ్య నాయుడు మాట్లాడుతూ అక్షరాస్యత సమాజ అభివృద్ధికి, వ్యక్తి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో అక్షరాస్యుడు అంటే చదవలేని వాడు కాదు,డిజిటల్ ప్రపంచాన్ని ఉపయోగించుకోలేని వాడే నిజమైన నిరక్షరాస్యుడు." అని పేర్కొన్నారు. ఈరోజు పిల్లలనుండి ప్రజల వరకు ప్రతి ఒక్కరు మొబైల్ కంప్యూటర్ ఇంటర్నెట్ వాడుతున్నారు. కానీ వాటిని సురక్షితంగా సమర్థవంతంగా ఉపయోగించుకోవడం నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. అదే డిజిటల్ లిటరసీ అని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు అక్షరాస్యుడు అవడంతో పాటు, డిజిటల్ అక్షరాస్యతపై దృష్టి సారించి భారతదేశాన్ని విశ్వ గురువు స్థానంలో నిలుపువుటకు తమ వంతు ప్రయత్నం చేయాలని రంగయ్య నాయుడు కోరారు. అడల్ట్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పెద్దలకు విద్య అందించడం ద్వారా సమాజంలో అవగాహన, చైతన్యం పెరుగుతుందని, ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మారితేనే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామీణ ప్రజలైన పేదరికంలో ఉన్నవారైనా, పట్టణ ప్రాంత ప్రజలైన డిజిటల్ ప్రపంచంలో వెనుక పడకుండా ఉండాలంటే ఆధునిక పరికరాల పైన జ్ఞానం అవసరమన్నారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ అక్షరాస్యత థీమ్ గా "డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడం"గా యునెస్కో పేర్కొందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు అక్షరాస్యుడు అవడంతో పాటు, డిజిటల్ పరికరాల పైన జ్ఞానం కలిగి ఉండాలని, సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలని, ఆధునిక భారతదేశ నిర్మాణానికి డిజిటల్ అక్షరాస్యత ఆయుధంగా మారనుంది అన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా టాస్ మరియు ఉల్లాస్ కార్యక్రమాల ఇన్చార్జ్ సిహెచ్ నాగేశ్వరరావు వ్యవహరించారు. ఖిలా వరంగల్ ఎంఈఓ ప్రసాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలోనే విద్యారంగానికి పెద్దపీట

- సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం
- విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్

**మరిపెడ,సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, దేశ రక్షణలో జవాన్లు పోరాడుతుంటే నాణ్యమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ గుర్తించిన ఉపాధ్యాయులు ఏం అర్జునమ్మ, నివేదిత, సంతోష్ కుమార్, వెంకన్న, శ్రీనివాస్, హేమ్లా, సృజన, రజిత, నిజాం పాషా, లింగయ్య, రామచంద్ర, సందీప్ కుమార్, భరత్, మా రెడ్డి, జానకి రాములు, పద్మ, ఎం జానకి రామ్ లను సత్కరించారు. సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణవేణి,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఎంఈఓ అనితాదేవి,జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు,మాజీ సర్పంచ్ రాంలాల్, నాయకులు గంధసిరి అంబరీష,షేక్ అఫ్జల్,బోర గంగయ్య,నల్లు శ్రీకాంత్ రెడ్డి, పి ఆర్ టి ఓ మండల అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి, కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,యుటిఎఫ్ జనార్దన చారి,కార్యదర్శి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.




# డోర్నకల్ మండలంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**డోర్నకల్ సెప్టెంబర్ 08: మేజర్ న్యూస్ (సూర్య)** సోమవారం డోర్నకల్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాల ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేషెంట్ ల యొక్క వివరాలు సిబ్బంది వివరాలను, ల్యాబ్ ను,చుట్టూ పరిసరాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టుప్రక్కల పరిశుభ్రమమైన వాతావరణంతో వచ్చే రోగులకు వైద్యాన్ని అందరికి ఖచ్చితంగా అందేలా చూడాలన్నారు. సరిపడా మందులు ఆసుపత్రిలో ఎప్పటికి అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం మైనారిటీ రెసిడెన్షియల్ పాటశాలను తనిఖీ చేసి. అక్కడి వంటశాల,స్టోర్ రూం,హాస్టల్ గదులు, తరగతిగదులను,స్టాఫ్ రూంలను పరిశీలించారు. విద్యార్థుల యొక్క తరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి షెడ్యుల్ ప్రకారం సిలబస్ పూర్తి చేసి విద్యార్థులలోని సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలన్నారు. ఇట్టి తనిఖీ లో డోర్నకల్ మునిసిపల్ కమిషనర్ నిరంజన్, వైద్యాదికారులు పాల్గొన్నారు.

# విధుల్లోకి చేరిన గ్రామ పరిపాలన అధికారులు

## - గ్రామీణ ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి
## - దేవరుప్పుల తహసీల్దార్ ఆడెపు అండాలు

**దేవరుప్పుల సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రభుత్వం గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం గ్రామ పరిపాలన అధికారుల (జిపిఓ) నియామకం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే జిపిఓ లకు నియామక పత్రాలు అందజేసింది. జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి విధుల్లోకి చేరాలని ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే సోమవారం దేవరుప్పుల మండల రెవెన్యూ కార్యాలయం పరిధిలో గల రెవెన్యూ గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులు విధుల్లోకి చేరారని తహసిల్దార్ ఆడెపు అందాలు తెలిపారు. దేవరుప్పుల మండలంలోని రెవెన్యూ గ్రామాలైన దేవరుప్పుల కు అంబాల శ్రీధర్ గౌడ్ ఇన్చార్జి జిపిఓ, మాదాపురం సాయబోయిన వెంకటేష్ ఇన్చార్జి జిపిఓ, కోలుకొండ దాసరి భాగ్యలక్ష్మి ఇన్చార్జి జిపిఓ, ధర్మపురం – రెండవ ఇన్చార్జి జిపిఓ ఎడ్ల రవి, చిన్నమడూర్ అజిజుద్దీన్ జిపిఓ, సింగరాజుపల్లి తాళ్ల రాఘవరెడ్డి జిపిఓ, మన్ పహాడ్ చెన్నూరి జయశ్రీ జిపిఓ, పెద్దమడూర్ తుంగ రాములు జిపిఓ, నీర్మాల జేరిపోతుల అనూష జిపిఓ, కడవెండి – మొదటి జిపిఓ పాశం యాకయ్య, కడవెండి– రెండవ జిపిఓ చేపూరి కృష్ణ, ధర్మపురం– మొదటి జిపిఓ గొడుగు రాజా రమేష్ లు విధుల్లోకి చేరారని ఎమ్మార్వో తెలిపారు.

**జిపిఓ లతో ప్రజలకు మెరుగైన సేవలు**

జీపీవోల నియామకంతో గ్రామీణులకు రెవెన్యూ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని, ప్రధానంగా జనన, మరణాలు, ప్రమాదాలు, ఆత్మహత్యలు, సంక్షేమ పథకాలు, ఇతరత్రా కార్యకలాపాల సమాచారం, సర్వేలు, విచారణ నివేదికలను గ్రామ పంచాయతీ అధికారి ద్వారా ఉన్నతాధికారులకు చేరవేయడం జరుగుతుందని కులం, ఆదాయం, నివాసం తదితర సేవల కోసం పంచనామా చేయడం, భూ రికార్డుల భద్రత, ప్రభుత్వ భూముల పరిరక్షణ, చెరువులు, నీటివనరుల గుర్తింపు, విపత్తు సమయంలో సహాయక చర్యలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత

## - వంగాల రవీంధర్




**నెల్లికుదురు సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య)** అడవులతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యమవుతుందని ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధులు వంగాలరవీందర్అన్నారు. సోమవారం మండలంలోని రాజుల కొత్తపల్లి, ఎర్రబెల్లిగూడెం గ్రామంలలో ఐటిసి– ఎంఎస్ కె భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ సంస్థ ఆధ్వర్యంలో వివిధరకాల మొక్కలు నాటారు. ఈ యొక్క కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగరపు కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చెట్లుపెరగడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గి స్వచ్ఛమైన పర్యావరణం,వాతావరణం ఏర్పడితుందని అన్నారు. చెట్లుమానవ మనుగడకు దోహదం పడుతాయని,అడవులతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యమని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు ప్రపంచం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య పర్యావరణం పరిరక్షణ అని ఇది ప్రభుత్వం,ఆయాశాఖలబాధ్యత ˊమాత్రమే కాదని,ప్రాధాన్యతను వివరిస్తూప్రజలను భాగస్వామ్యం చేయ్యాలి అని ఆయనకోరారు. పెట్టిన ప్రతి చెట్టు బతికించాలి, అదే ప్రజల ముందు ఉన్న పెద్ద కర్తవ్యం అని రేపటి తరాలకు ఎదో ఇవ్వాలని అనుకుంటాం కానీ చెట్లు ఇవ్వాలి ఆక్సిజన్ ఇవ్వాలి అని మానవాళి భవిష్యత్ కూడా మొక్కల పెంపకం చాలా కీలకమని తెలిపారు. అనంతరం ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని తెలిపారు. చెట్లు మానవ మనుగడకు దోహదం చేస్తున్నాయని, వర్షాలు సంవృద్ధిగా కురావలంటే చెట్లు,అడవులు పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్నతనం నుండే మొక్కల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ పెంచాలని అన్నారు అనంతరం ఎర్రబెల్లి గూడెం గ్రామ పరిధిలో పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా మామిడి జామ పనస మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు ఎండి ఇస్మాయిల్,పాఠశాలఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధుల వితంతుల పెన్షన్ ఆరు వేలకు పెంచాల్సిందే

**- పాకాల కుమారస్వామి మాదిగ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**- కలెక్టరేట్ ముట్టడి మహాధర్నాకు బయలుదేరిన ఆసరా పెన్షన్ దారులు**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 8 (సూర్య న్యూస్)** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడి మహాధర్నా విజయవంతం చేయడం కోసం బచ్చన్నపేట మండల గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి విహెచ్పిఎస్ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నరాల క్షీణత కలిగిన వారు గీతా నేత చేనేత చేయూత పింఛన్దారులు తరలి వెళ్లారు ఈ కార్యక్రమలో ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి పాకల కుమారస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ కు ముందు 2000 పింఛన్ 4000లు, 4000ల పింఛన్ 6000 పెన్షన్ పెంచి ఇస్తానని మాట ఇవ్వగ20వై నెలలు గడుస్తావున్న ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవు నూతన పెన్షన్లు పాత పెన్షన్లు పెంచి ఇవ్వాలని ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిని కోరడం జరుగుతు ఉంది పెన్షన్ పెంచని పక్షంలో ఈ ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని,వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేయుత పింఛన్దారులు గీత నేత కార్మికులు బీడీ కార్మికులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా సీనియర్ నాయకులు నల్ల అంజయ్య మాదిగ, చల్లాపురం శ్రీకాంత్ మాదిగ, పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లకు బిజెపినే ప్రధాన అడ్డంకి

**- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి**

**- ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**

**మరిపెడ,సెప్టెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):** బీసీ రిజర్వేషన్లు రాకుండా,తమ రాజకీయ అవకాశవాదం తో కేంద్ర బిజెపి ప్రభుత్వం మోకలడ్డుతుందని ఆత్మ కమిటీ చైర్మన్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు.సిపిఐ మరిపెడ మండలం కార్యవర్గ సమావేశం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సోమవారం జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు శాసనసభలో బిల్లు ఆమోదించినా రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలుగా వాడుకుంటూ బిల్లు ఆమోదం కాకుండా అడ్డుకుంటున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీ శ్రేణులు తగురీతిలో సమాయత్తం కావలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసి ఘోష్ నివేదిక బిఆర్ఎస్ అవినీతిని తేటతెల్లంతో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించవలసిన విషయమన్నారు.రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో కేంద్రం ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని కుయుక్తుల్ని, లాలూచీ రాజకీయాలను మానుకొని,రాష్ట్రానికి న్యాయంగా కేటాయించాల్సిన యూరియా వెంటనే విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,మల్లెపాక యాకన్న, రాసాల యుగేందర్,జి ఎల్లయ్యా, తదితరులు పాల్గొన్నారు



# లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించొద్దని సమావేశం

**పాలకుర్తి సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాబురావు ఇంకా కొంతమంది ఆదివాసి నాయకులు లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వెయ్యడం జరిగిందని లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు బానోతు మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం చౌరస్తాలో ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో లంబాడి రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ ధరావత్ జై సింగ్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుగులోతు వీరేష్ నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ లంబాడీలు భారత రాజ్యాంగం ఎస్టిల రిజర్వేషన్ ను ఆర్టికల్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో చేర్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు ల ఆరోపణలు నిజం కాదని లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు లంబాడి కోయ జాతుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు అని వారు అన్నారు.ఈనెల 9న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో లంబాడీల శాంతి ర్యాలీ 10 వేల మంది లంబాడీలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం నుండి లంబాడీలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి జేఏసీ పాలకుర్తి మండలం కన్వీనర్ లాకావత్ వెంకట్ నాయక్, కార్యవర్గ సభ్యులు లకావత్ నాగరాజు నాగరాజు నాయక్, లకావత్ సురేష్ నాయక్, లావుడ్యా దేవేందర్ నాయక్, మాలోత్ కాల్ రాం నాయక్, బోద రాజు నాయక్, బానోత్ ఛత్రు నాయక్,బోద గోవర్ధన్ నాయక్,బానోత్ మహేందర్ నాయక్,లకావత్ అంజన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే




**చెన్నారావుపేట ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ సూర్య** చెన్నారావుపేట మండలం తోపన్ గడ్డ తండ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తల్లి బానోతు లాలి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించి,వారికుటుంబసభ్యులను పరామర్శించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి,. మాజీ సర్పంచ్ గుగులోత్ కృష్ణ,లింగగిరి మాజీ ఎంపీటీసీ పరకాల రాజన్న,మాజీ సర్పంచ్ బాదావత్ అంకి, ఈర్య,గుగులోతు స్వామి నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ ఈర్య, ప్రభాకర్. ప్రసాద్. శ్రీను.మాలోతు బాలు.బాలు రాజు. నునావత్ బిచ్చ. రమేష్. పాల్గొన్నారు ..

# సాంస్కృతిక కళా ఉత్సవ పోటీలలో ద్వితీయ విజేతగా ఈసంపల్లి పవన్




**నెల్లికుదురు సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య)** జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాంస్కృతిక కళా ఉత్సవ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలోభాగంగా మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఈసంపల్లి పవన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతూ తన డప్పు వాయిద్యంతోఅంచలంచలుగా పోటీలలో గెలుస్తూ జిల్లా స్థాయి పోటీలలో సోమవారం ద్వితీయ విజేతగా గెలుపొందినట్లుఅయన తెలిపారు. చిన్నతనంలోనే చదువుతోపాటు ప్రత్యేక కళ ఉన్నందుకు అధికారులు అభినందించారని తెలిపారు.

# ఓటర్ జాబితా ముసాయిదాపై సమావేశం



**గణపురం రూరల్ సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య:** స్థానిక సంస్థల ఎన్నికల ముసాయిదా జాబితా పై మండల అభివృద్ధి అధికారి ఎల్.భాస్కర్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానిక సంస్థ ఎన్నికల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా వివరాలు వెల్లడించారు.సమావేశం లో వివిధ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు చేసిన పలు సూచనలను చేశారు మరణించిన, వివాహమై వెళ్ళిన వారు పేర్లను వృత్తిరీత్యా బయటకు వెళ్లే వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.